


నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 16 ఫిబ్రవరి 2026

పేజీలు 13

అత్యంత వైభవంగా

## ప్రారంభమైన తిమ్మమాంబ ఉత్సవాలు

**తిమ్మమాంబ పల్లకిని లాగిన ఎమ్మెల్యే కందికుంట ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

ఎన్ పి కుంట, మేజర్ న్యూస్ : ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద మహాశివరాత్రి వేడుకలు శనివారం రాత్రి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ వేడుకలు సోమవారం వరకు జరుగును న్నాయి. గ్రామ దేవత అయిన తిమ్మమాంబ అమ్మవారి ఎమ్మెల్యే కందికుంట కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు చేసి అమ్మ వారి ఆశీస్సులు తీసు కొని గ్రామ దేవత అయిన తిమ్మమాంబ ఊరేగింపు రథోత్సవాన్ని ఎమ్మెల్యే కందికుంట ప్రారంభించారు.

02



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

**చిద్విలాస రూపహ: శివోహం.. శివోహం.. అనంతపురం నగరంలో ఏ శైవ క్షేత్రానికి వెళ్లినా.. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఈ ఏడాది ప్రత్యేకంగా అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీలో నిర్వహించిన శివోత్సవం కార్యక్రమం అనంతవాసుల దృష్టిని ఆకర్షించింది.**

# చిద్విలాసరూపహ : శివోహం.. శివోహం..

**శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు...**

- భక్తుల దృష్టిని ఆకర్షించిన శివోత్సవం...
- అరుణాచలేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తజనం
- ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యేలు దగ్గుపాటి, పరిటాల సునీత, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మాజీ మేయర్ స్వరూప
- శ్రీనగర్ కాలనీలో శాస్త్రోక్తంగా నిర్వహణ..
- భక్తులతో కిక్కిరిసిన శైవ క్షేత్రాలు..

03



## జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలలో సత్తా చాటిన యతిష్

**ద్వితీయ స్థానంలో నిలిచి రజతం తో సత్తా**




అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలలో అనంత పురం నగరంలోని పాతూరుకు చెందిన యతీష్ అనే చిన్నారి తన సత్తాను చాటు కున్నాడు. అండర్ 10 విభాగంలో అత్యంత ప్రతిభను కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచాడు దీంతో అతనికి రజత పథకాన్ని అందించి కోచ్ నాగేంద్ర ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పో టీలలో సత్తా చాటాలని ఆకాంపించారు. రానున్న కాలంలో జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు చేరుకోవడమే లక్ష్యంగా చిన్నారి అత్యంత ప్రతిభను చాటుతున్నాడని కోచ్ వెల్లడించారు.



## ఓం నమః శివాయః

**శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు**

**ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**

రాయదుర్గం, మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పుర స్కరించుకుని ఆదివారం నియోజక వర్గంలోని శివాలయాలు "హరహరమహాదేవ"," శంభోశంకర", " ఓం నమఃశివాయః" అంటూ శివనామస్మరణతో మార్మోగాయి. ఈ సందర్భంగా విద్యుద్దీపాలంకరణలతో శైవాలయాలు సర్వాంగ శోభను సంతరించుకున్నాయి. ఉదయం నుండే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలో ప్రసిద్ధిగాంచిన జంబుకేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు అభిషేకం, లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని నేతాజి రోడ్డులో ఉన్న రామలింగేశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. అలాగే మండలంలోని చదం గ్రామం వద్ద లింగాల బండపై వెలిసిన శ్రీపశుపతి నాథుని (చతుర్ముఖేశ్వర స్వామి) ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శివాలయాల్లో ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు నిరంతర అభిషేక కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు ఆయా ఆలయాల ఆర్చకులు తెలిపారు. అలాగే సోమ వారం ఉదయం 7 గంటలకు రుద్రహోమం, మహామంగళ హారతి, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే బళ్ళారి రోడ్డులోని నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేకంగా అలంకరించిన శ్రీ నీలకంఠేశ్వ రుడు, శ్రీరాజ విద్యాశ్రమంలోని పాదరసలింగం, బసవేశ్వం స్వామి ఆలయం, నగరేశ్వరస్వామి ఆలయం, చంద్రమౌళేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు శివుడిని దర్శించుకున్నారు. పట్టణంలోని శనైశ్చరాలయంతో పాటు మండలంలోని మద్దానేశ్వర స్వామి ఆలయం

మిగతా 4లో

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన ఏది?

- సమీక్ష సమావేశాలలో ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు ఆదేశాలిస్తున్న.. క్షేత్రస్థాయిలో నోచుకోని అమలు
- విధులకు హాజరవుతున్నమా? వెళుతున్నామా అనే రీతిలో పలు శాఖల అధికారుల వైఖరి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో.. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంది. ప్రభుత్వం అ మలు చేసే ప్రతి పథకం. ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి అర్హులందరికీ.. చేరవే యవలసిన.. ప్రభుత్వ శాఖల అధికారులపై బాధ్యత ఉంటుంది. పేదలకు సంక్షేమ పథకాలు అందినప్పుడే.. ఆ ప్రజలు ఆర్థిక అభివృద్ధి చెంది కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.

మిగతా 3లో

వైభవంగా శ్రీ కాటికోటేశ్వర క్షేత్రంలో

## మహాశివరాత్రి వేడుకలు




**తాడిమర్రి మేజర్ న్యూస్:** మండలంలో చిల్లవారిపల్లి శ్రీ కాటికోటేశ్వర క్షేత్రం మహాశివరాత్రి పర్వదినం సం దర్భంగా శనివారం భక్తజనాలతో కిక్కిరిసిపోయిం ది. వేకువ జాము నుంచే "హర హర మహాదేవ శంభో శంకర" నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమోగా యి. ఉదయం బ్రహ్మముహూర్తంలోనే ఆలయ ద్వారా లు తెరవగా, గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రా భిషేకాలు, పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహిం చారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగి న రుద్రాభిషేకం కార్యక్రమం భక్తులను ఆధ్యా త్మిక భావంలో ముంచెత్తింది. అలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో సుందరంగా అలంకరించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు గంటల తరబడి క్యూలో నిలబడి, తమ మొక్కులు తీర్చుకున్నారు. యువత భక్తి గీతాలతో శివనామస్మ రణ చేశారు. మధ్యాహ్నం మహానైవేద్యం సమర్పించి తీర్థప్ర సాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదా న కార్యక్రమం నిర్వహించగా, వందలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామ పెద్దలు, యువకులు సేవలు అందించారు. రాత్రి జాగరణ కార్యక్రమంలో భాగంగా భజన మండళ్లు శివభక్తి గీతాలను ఆలపించగా, భక్తులు రాత్రంతా శివనామస్మరణలో నిమగ్నమయ్యారు.

## శ్రీ రామేశ్వర ఆలయ అభివృద్ధికి రూ.1లక్ష విరాళం

### దాతృత్వం చాటుకున్న టిడిపి నాయకుడు పెద్ద తిప్పయ్య



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య శ్రీ రామేశ్వర దేవాలయ అభివృద్ధికి ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు విరాళము ఇస్తానని ప్రకటించారు. గత సంవత్సరం ఒక లక్ష 116 విరాళం ఇవ్వడం జరిగింది. 2026 సంవత్సరం ఒక లక్ష రూపాయలు విరాళం అందించారు. అనంతరం టిడిపి నాయకులు పెద్ద తిప్పయ్య మాట్లాడుతూ నేను ఉన్నంతవరకు (జీవితాంతం) ప్రతి సంవత్సరం ఒక లక్ష ప్రకారం దేవాలయ అభివృద్ధికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ విరాళము పెద్ద తిప్పయ్య, భార్య ఈశ్వరమ్మ, కుమారుడు సాయి తేజ, కూతుర్లు శ్రీలేఖ-పరమేశ్వర్, రితోజ-హరీష్, స్నేహ-అనిల్, మనవడు, గగన్ సాయి-ఖుషిక్ సాయి వీరు చేతులమీదుగా శివపార్వతుల కళ్యాణమండపం నందు ధనుంజయ రెడ్డి, రిటైర్డ్ టీచర్ ఈశ్వరప్ప, పురోహితులు మదన్మోహన్ శాస్త్రి, తిప్పేస్వామిల కు చెక్కు రూపేనానగదు అందించడం జరిగింది.

## హర హర శంభో శంకర...

### నామస్మరణతో మార్మోగిన గవి సిద్దేశ్వరాలయం

### కర్ణాటక ఆంధ్ర నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చినా భక్తులు

### రాయదుర్గం గ్రామీణ సీఐ కే.వెంకటరమణ పర్యవేక్షణలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి బందోబస్తు





డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా గవి సిద్దేశ్వర ఆలయం భక్తులతో కిటికీటలాడింది.. హీరేహాళ్ మండలంలోని హెచ్. సిద్దాపురం సమీపంలోనే పచ్చటి అడవి మధ్యలో వెలసిన గవి సిద్దేశ్వరుని మహాశివరాత్రి పర్వదినం వేడుకలలో భాగంగా ఆలయం ఉదయం నుంచి స్వామివారికి గంగపూజ, అభిషేకాలు, ప్రత్యేక విశేషమైన పూజలు అర్చకులు మహేష్ నిర్వహించారు.. ఆంధ్ర కర్ణాటక నుంచి ఉదయం నుంచి భక్తులు క్యూలైన్లో బారులు తీరారు... శివనామస్మరణతో ఆలయం మార్మోగింది.. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ పర్యవేక్షణలో ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.. అనంతరం భక్తు లు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు... ఈ కార్యక్రమం లో పోలీసులు హెడ్ కానిస్టేబుల్ గంగన్న, శ్రీనివాసులు, ధనుంజయ, పోలీసులు కృష్ణారెడ్డి, రామాంజనేయులు, నాగరాజు, రంగారెడ్డి, రమేష్, మల్లికార్జున, తదితరులు బందోబస్తు నిర్వహించారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం ఉద్దేహాల్ గ్రామంలో రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదివారం కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మెట్టు, గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజినేయులు, మండల నాయకులు ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ విభాగ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మెట్టు

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం విలేఖరి వంశీ రెడ్డి కుమార్తె పుట్టినరోజు వేడుకల్లో రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజినేయులు, మండల నాయకులు జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు అభిమానులు వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం విందు ఏర్పాటు చేశారు.

# ప్రత్యేక రైళ్లు మార్చి వరకు పొడిగింపు..

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: తెలుగు రాష్ట్రాల మీదుగా తిరుగుతున్న పలు ప్రత్యేక రైలుసర్వీసులను ప్రయాణీకుల సౌకర్యార్థం మార్చివరకు పొడిగించినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ప్రతి బుధవారం నర్సాపూర్ నుంచి తిరువణ్ణామలై వెళ్ళే నంబర్ 07219 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ను మార్చి 25 వరకు, తిరుగు ప్రయాణంలో ప్రతి గురువారాల్లో తిరువణ్ణామలై నుంచి నర్సాపూర్ వెళ్ళే నంబర్ 07220 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసును మార్చి 26 వరకు పొడిగించారు. అలాగే విశాఖపట్నం నుంచి బెంగళూరు వెళ్ళే నంబర్ 08581 ఎక్స్ ప్రెస్ ను మార్చి 29 వరకు, బెంగళూరు నుంచి విశాఖపట్నం వెళ్ళే నంబర్ 08582 ఎక్ ప్రెస్ ను మార్చి 30 వరకు పొడిగించారు. విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్ళే నంబర్ 08547 ఎక్ ప్రెస్ ను మార్చి 25 వరకు, తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్ళే నంబర్ 08548 ఎక్స్ ప్రెస్ ను మార్చి 26 వరకు, భువనేశ్వర్ నుంచి యశ్వంతపూర్ వెళ్ళే నంబర్ 02811 ఎక్స్ ప్రెస్ ను మార్చి 28 వరకు, యశ్వంతపూర్ నుంచి భువనేశ్వర్ వెళ్ళే నంబర్ 02811 ఎక్స్ ప్రెస్ ను మార్చి 30 వరకు,సాంబల్పూర్ నుంచి ఈరోడ్ వెళ్ళే నంబర్ 08311 ఎక్స్ ప్రెస్ ను మార్చి 25 వరకు, ఈరోడ్ నుంచి సాంబల్పూర్ వెళ్ళే నంబర్ 08312 ఎక్స్ ప్రెస్ ను మార్చి 27 వరకు, విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్ళే నంబర్ 08583 ఎక్స్ ప్రెస్ ను మార్చి 30 వరకు, తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్ళే నంబర్ 08584 ఎక్స్ ప్రెస్ ను మార్చి 31 వరకు, విశాఖపట్నం నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 08579 ఎక్స్ ప్రెస్ ను మార్చి 27 వరకు, చర్లపల్లి నుంచి విశాఖపట్నం వెళ్ళే నంబర్ 08580 ఎక్స్ ప్రెస్ ను మార్చి 28 వరకు,దానాపూర్ నుంచి బెంగళూరు వెళ్ళే నంబర్ 03251 ఎక్స్ ప్రెస్ ను మార్చి 31 వరకు, బెంగళూరు నుంచి దానాపూర్ వెళ్ళే నంబర్ 03252 ఎక్స్ ప్రెస్ ను ఏప్రిల్ 02 వరకు పొడిగించారు.





## అత్యంత వైభవంగా ప్రారంభమైన తిమ్మమాంబ ఉత్సవాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

గ్రామ దేవత అయిన తిమ్మమాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు, ఉప సర్పంచ్ యోగేశ్వర సమర్పించారు. గ్రామదేవత తిమ్మమ్మ మర్రిమాను, ఎగువ గూటిబైలు, దిగువ గూటిబైలు, వీటితోపాటు పలు వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామాల్లో మహిళలు తిమ్మమాంబకు కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేసి అమ్మవారికి పసుపు, కుంకుమ అందజేశారు. ఆదివారం నుంచి జరిగే మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం తో చుట్టుపక్కల పరిసరాల నుంచి అధిక సంఖ్యలో జనం పాల్గొన్నారు. ఈ వేడుకలకు వచ్చే పర్యాటకులకు భక్తులు, మర్రిమానులో ఎమ్మెల్యే ఉచిత భోజనం వసతి కల్పించి, ఉత్సవాలకు ఇతర జిల్లాల నుంచి వచ్చే వారికి ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పించారు. మర్రిమాను లో జరుగుతున్న మహా శివరాత్రి వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కదిరి డీఎస్పీ శివ నారాయణ స్వామి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోకదిరి ఆర్డీవో వివిఎస్ శర్మ తెలుగుదేశం మండల కన్వీనర్ శ్రీ రామ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ దండ రవి, సింగిల్ విండో అధ్యక్షుడు చంద్ర శేఖర్ నాయుడు, మాజీ జడ్పిటిసి ఆలయ కమిటీ చైర్మన్ వెంకట నారాయణ స్వామి, శ్రీనివాసులు, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం... కళ్యాణదుర్గం సర్వనాశనం

### భైరవాని తిప్ప, పేరూరు ప్రాజెక్టులకు నిధులు కేటాయించి జీవం పోసిన బడ్జెట్

### రాయలసీమ ఆర్టికల్ హబ్ గా మార్చేందుకే బడ్జెట్

### ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో రాష్ట్రం తో పాటు, కళ్యాణదుర్గం నియోజకవర్గం, అభివృద్ధి జరగలేక, సర్వనాశనమైందని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఒక ప్రకటనలో పేర్కొంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆర్భాటాలకు, రాచకాలకు, జీవం పోసి, పేద ప్రజలపై కక్ష సాధింపు దిశగా పనిచేసిన వైసిపి ప్రభుత్వం అభివృద్ధి చేయక రాష్ట్రాన్ని నాశనం చేసిందని ఎమ్మెల్యే మండిపడ్డారు. భైరవాన్ తిప్ప పేరూరు ప్రాజెక్టులకు రూ.220 కోట్ల కేటాయించి ప్రాజెక్టులకు పునర్జీవం రాష్ట్ర బడ్జెట్ తీసుకొచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో హంద్రీనీవాకు రూ.3158వేల కోట్లు, హెచ్.ఎల్.సికి రూ.241కోట్లు కేటాయించిందన్నారు. జిల్లాలో దాదాపుగా 15140 ఇతరులకు సూక్ష్మశధం కోసం నిధులు కేటాయించగా అనంత జిల్లాకు ఏకంగా 1372 కిలోమీటర్ల గ్రామీణ రోడ్ అభివృద్ధి కి శ్రీకారం చుడుతుందన్నారు. వ్యవసాయంలో రైతులకు డ్రోన్లు వినియోగానికి 1090 కోట్ల రూపాయలు కేటాయించి ఎం ఎస్ ఎం పార్కుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సాధించి వాటికి నిధులు కూటమి ప్రభుత్వం కేటాయించిందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలకు అభివృద్ధి బాటలకు కూటమి ప్రభుత్వం బడ్జెట్ను ప్రవేశపెట్టి ప్రజలకు మేలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు రాష్ట్ర ప్రజలు, కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని, ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్ మరింత అభివృద్ధికి దోహదపడుతుందని కూటమి పెద్దలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.







## శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణం

- అధిక సంఖ్యలో కళ్యాణం తిలకించిన భక్తులు - భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర దేవాలయంలో మహా శివరాత్రి పురస్కరించుకొని ఆదివారం వైభవంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి శ్రీ రామేశ్వర స్వామికి విశిష్ట పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి స్వామివారికి పుణ్యాహవాచ నాది కార్యక్రమాలు, 9 గంటలకు పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వార్చన, నైవేద్యం మహా మంగళహారతి నిర్వహించారు, 11:08నిమిషాలకు పురోహితుడు మదన్ మోహన్ స్వామి వారి చేతులమీదుగా శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. శివుని తరుపున ఆకర్ల భార్య సూర్య తేజ పూజలు నిర్వహించగా, పార్వతి తరుపున చల్లా శ్రీరాములు భార్య విద్యావతి పాల్గొని శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ముందుగా వారి వారి ఇళ్ల నుంచి శివుని, పార్వతిల ఉత్సవ విగ్రహాలు పల్లకిలో వేరువేరుగా ఊరేగింపుగా దేవాలయానికి తీసుకువచ్చి దేవాలయంలోని కళ్యాణకట్ట వద్ద వేదమంత్రాలతో పూజలు నిర్వహించి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణం తిలకించి అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ప్రసాద, అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను పూలతో అలంకరించిన ట్రాక్టర్ ను పూలతో ప్రత్యేకంగా అలంకరించి అందులో ఉంచి పురవీధుల గుండా మేళతాళాలతో భజనలతో ఊరేగింపు నిర్వహించారు. రాత్రి 10 గంటల నుండి లింగోద్భవ కాలానంతరం వరకు రుద్రాభిషేకం జరుగును. రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు సకల దేవాలయ భజన బృందాలచే శివనామ సంకీర్తనతో భజన కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమాలు వంశ పారంపర్య అర్చకులు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన ఏది?

(మొదటి పేజీ తరువాయి)

అప్పుడే ప్రభుత్వం అనుకున్న లక్ష్యం కూడా నెరవేరుతుంది. అయితే ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అధికారుల పనితీరుపై జిల్లా ఉన్నతాధికారులు, రాప్తాడు ఎమ్మెల్యే సునీతమ్మ తరచూ అనంతపురం రూరల్ మండలంలోనీ అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి.. ఏ.. పథకాలు ఏ శాఖల ద్వారా అమలు అవుతున్నాయి.. ప్రజలకు ఎంత మేరకు చేరవేశారు... అంశాలపై సమీక్షించుకొని.. ప్రభుత్వ లక్ష్యాల మేరకు.. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా విస్తృత అవగాహన ప్రచారం కల్పించాలని ఆదేశించారు. అయితే అనంతపురం రూరల్ మండలంలో... మండల అభివృద్ధి అధికారి, రెవిన్యూ, వ్యవసాయ శాఖలతో పాటు మరో రెండు, మూడు శాఖల పైనే... అప్పుడప్పుడు ప్రజలకు గ్రామసభల ద్వారా అధికారులు అవగాహన కల్పిస్తున్నారు తప్ప..... ఇంకా అనేక ప్రధాన శాఖలు అమలు చేస్తున్న పథకాలపై పూర్తిస్థాయి ప్రజలకు అవగాహన కల్పించడంలో.. పలు శాఖల అధికారులు విఫలమవుతున్నారు. కేవలం విధులకు హాజరయ్యామా... ఉన్నతాధికారులకు అడిగిన నివేదికలు పంపించమా... తిరిగి ఇంటికి వెళ్ళిపోయామా అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు.. ప్రభుత్వం ఏ ఏ పథకాలు అమలు చేస్తుందో కూడా.. గ్రామాలలో ప్రజలు అవగాహన లేక.. తెలియక... అనేక పథకాలను కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందకపోతే.. ప్రభుత్వంపై కూడా ప్రజలలో నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలపై విస్తృత అవగాహన కల్పించకపోతే... ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరవు. ప్రజల జీవన పరిస్థితిలు కూడా మెరుగుపడవు.

# వైభవంగా శ్రీ పొలతల అక్క మహాదేవతల మహోత్సవం



వెండి ఆభరణాలతో దర్శనం ఇస్తున్న శ్రీ పొలతల అక్క మహాదేవతలు



ఆలయ పూజారులను ఘనంగా సన్మానించిన భక్తులు

**- మహాశివరాత్రిని పురస్కరించుకొని 14 ఏళ్లుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక సంప్రదాయం**

**- మహానీటి కోనలో ఏడు అక్కచెల్లెమ్మలకు ప్రత్యేక అభిషేకాలు**

**- ఉరుములు, బాజాలతో ఘన శోభాయాత్ర**

అనంతపురము మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ అక్క మహాదేవతల వార్షిక ఉత్సవాలు ఈ సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించబడ్డాయి. 14వ వార్షికోత్సవాన్ని సందర్భంగా ఆలయ ప్రాంగణం పుష్పాలంకరణలతో, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా మారింది. పరిసర గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవార్ల దర్శనం పొందారు. ఉదయం నుంచే వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. అక్కదేవతలకు మహా మంగళహారతులు సమర్పించగా, మహానీటి కోన వద్ద ఏడు మంది అక్క చెల్లెమ్మలకు పాలు, పెరుగు, తేనె, చందనం, కుంకుమ వంటి పవిత్ర ద్రవ్యాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్లను వెండి ఆభరణాలతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వేడుకలను చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ సేవకులు ఆధ్వర్యంలో అన్న ప్రసాదాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వెయ్యి మందికి పైగా భక్తులు పాల్గొని అమ్మవార్ల ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామ పెద్దలు, దాతలు మరియు యువకుల సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది. భక్తులు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు. సాయంత్రం వేళ ఉరుములు, భాజాబంధురుల నాదాల మధ్య అమ్మవార్ల శోభాయాత్ర ఘనంగా ప్రారంభమైంది. మేరవన గుడి నుండి ఆర్మూర్ రోడ్డు కొడలి,వైపు సాగిన ఈ ఊరేగింపు చంద్రబాబు నాయుడు కొట్టాలా, రుద్రంపేట, తదితర ప్రాంతాల గుండా కొనసాగింది. మార్గమధ్యంలో భక్తులు దీపారాధనలు చేసి, కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ భక్తి పరవశంతో అమ్మవార్ల దర్శనం పొందారు. గత 14 సంవత్సరాలుగా మహాశివరాత్రి సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రతి ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతుండటం విశేషం. శ్రీ పొలతల అక్క మహాదేవతల ఆశీర్వాదం కోసం భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. ఈ ఉత్సవాలు ప్రాంతీయ ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి.







## చిద్విలాసరూపహ: శివోహం.. శివోహం..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుండి వివిధ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సామూహిక రుద్రాభిషేకంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అరుణాచలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఎమ్మెల్యే లు దగ్గుపాటి ప్రసాద్, పరిటాల సునీత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మాజీ మేయర్ స్వరూప తదితరులు ప్రత్యేక పూజలలో పాల్గొని శివుని అనుగ్రహం పొందారు. అనంతపురం శ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమములో శతరు ద్ర మహా యాగము28 హోమ కుండములతో 108 దంపతులతో ఉదయం 6-30 గంటలకు ప్రారంభమై మధ్యానం 1 గంటకు మహా పూర్ణ హుతి అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం అభిషేకములు ఉదయం 6-00 నుంచి ఉదయం 8-30 గంటల వరకు జరిగాయి. 6 అడుగుల అమర్ నాథ్ మంచు లింగము రాత్రి 10-30 నుండి శ్రీ అనంతేశ్వర మహాలింగమునకు భక్తుల స్వహస్తములచే అఖండ భస్మాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రెసిడెంట్ అరవింద్ వైస్ ప్రెసిడెంట్ రత్నగిరి దేవరాజు, సెక్రెటరీ మల్లికార్జునట్రెజరర్ ప్రసాద్ లక్ష్మీనారాయణ విశ్వనాథం శెట్టి, పాల్గొన్నారు. ఒకటో రోడ్డు లోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో నందీశ్వరునిపై పైన ఆదిదంపతులు ఆసీనులై భక్తులకు దర్శన భాగ్యం కలగజేశారు. సాయంత్రం శివపార్వతులు వివిధ పుష్ప మాలలతో బంగారు ఆభరణాలతో అలంకరించుకొని నందీశ్వరునిపై ఆశీనులు కాగా పుర ప్రజలు దర్శించుకుని పునీతులయ్యారు. కార్యక్రమంలో ఆలయం కార్యనిర్వహణ అధికారి నాగేంద్రుడు, చైర్మన్ నరేంద్ర చౌదరి లతోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు శారద నగర్ లోని శ్రీ శృంగేరి శంకర మఠం నందు ఉదయం నుండి చంద్రమౌళీశ్వర స్వామికి విశేష పూజలు జాము పూజలు నిర్వహించారు కార్యక్రమంలో బ్రాంచ్ హెడ్ సత్యప్రసాద్ మేనేజర్ మోహన్ రావు ఆలయ అర్చకులు నరసింహా లు పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో హిందూ ధర్మ ప్రచార మండలి ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. లక్ష పార్థవలింగాలకు భక్తులచే పూజలు నిర్వహించారు. అనంతరం వేకువజామున వాటిని జలంలో నిమజ్జనం చేశారు. విద్యార్థులకు కంకణ ధార రుద్రాక్షలు పంపిణీ చేశారు. ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి కార్యక్రమంలో శ్రీపాద వేణు, నాగేశ్వరి బాబు, వేణు పాల్గొన్నారు. గీతా మందిరంలో భక్తులు స్వామికి క్షీరాభిషేకం నిర్వహించారు. పాతూరు లోని విరూపాక్ష ఆలయం విశేష పూజలను నిర్వహించారు.

## 1008 పార్శవ లింగాలకు విశేష పూజలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నగరంలోని హెచ్ ఎల్ సి కాలనీలో వలి స్వామి ఆశ్రమం, శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు ఆలయంలో శివరాత్రి మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం భక్తులు చాగంటి లత భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు పుట్ట మట్టితో 1008 పార్సవ లింగాలను తయారు చేయగా వాటిని ఊరేగింపుగా ఆలయం వరకు తీసుకొని వచ్చారు. ఆలయంలో ద్వాదశ జ్యోతిర్లింగాలు ఏర్పాటు చేసి విశేష పూజలను నిర్వహించారు. జాము పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పుబ్బ రాజు విజయకుమార్ లింగాల మల్లికార్జున రామకృష్ణ నాగ ప్రసాద్ ఆనంద్ కుమార్ నాగభూషణం చంద్రశేఖర్ బాబు శివమ్మ ముత్యాలమ్మ అనూష మాధవి ఆలయ ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం దేవనూరు సుందరం విజయ కుమార్ తెలిపారు.

## జిసిసి ఎనిమిదో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత

### గంజికుంట ఈగల్స్ రన్నర్స్ గా నిలిచిన హోతూర్ లెవెన్స్



వజ్రకరూరు, మేజర్ న్యూస్ : మండలంలోని గంజికుంట గ్రామంలో జనవరి 14వ తేదీ ప్రారంభమైన జిసిసి ఎనిమిదో టెన్నిస్ క్రికెట్ బాల్ టోర్నమెంట్ అట్టహాసంగా ముగిసింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో హూతుర్ లెవెన్స్ జట్టుతో పోరాడి గంజికుంట ఈగిల్స్ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన హూతుర్ లెవెన్స్ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. అనంతరం లక్ష చేదనకు దిగిన గంజికుంట ఈగిల్స్ జట్టు అద్భుతమైన ఇన్నింగ్స్ ప్రదర్శించి, 3 ఓవర్లు మిగిలి ఉండగానే 128 పరుగులు సాధించి ఫైనల్ విజేతగా నిలిచింది. ఎనరైన్ హార్వెస్టింగ్ మిషన్ డీలర్ సుధాకర్ వారి సోదరులు ఫైనల్ విజేతకు కప్పుతో పాటు రూ.60వేల నగదు బహుమతిని అందజేశారు. రెండో స్థానంలో రన్నర్స్ గా నిలిచిన హూతుర్ లెవెన్స్ జట్టుకు కప్పుతోపాటు రూ.30వేల నగదు పారితోషికం అందజేశారు. మూడో స్థానంలో నిలిచిన సన్నీ లెవెన్ గంజికుంట టీంకు గంజికుంట అంబేద్కర్ కమిటీ రూ.10,000లతో పాటు కప్పు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిసిసి గౌరవ అధ్యక్షులు బిపి వీరప్ప, అధ్యక్షులు జయేంద్ర రెడ్డి, జక్కల శ్రీనివాసులు, ఆవుల కుల్లాయప్ప, గ్రామంలోని యువజన విభాగం పాల్గొన్నారు.




## బహిరంగ నోటీసు

**యిందు మూలముగా యావన్మందికి తెలియచేయడ మేమనగా శ్రీసత్యసాయి జిల్లా, నల్లమాడ మండలము, రెడ్డిపల్లె గ్రామములో డోర్ నెం:1-16గల యింటిలో కాపురము ఉండే, యం.రమణారెడ్డి భార్య ముక్తాపురం ప్రభావతమ్మ అయిన నా కక్షిదారురాలు తరపున నేను,ఆమె సూచనల మేరకు యిచ్చే నోటీసు ఏమంటే 12-2-26న ఉదయము 11గంటలకు కదిరి ఆర్.టి.సి.బస్టాండ్‌లో తనగ్రామమైన రెడ్డిపల్లె పోవుటకు బస్సు కొరకు కాచుకొని వున్న సమయములో నాకక్షిదారురాలి ప్లాస్టిక్ బ్యాగు, అందులో వుంచిన ఆమె యింటి స్థల రిజిష్టర్డు విక్రయ పత్రము తేదీ 9-7-2007, రిజిష్టర్డు పత్రము నెంబర్ 3846/2007 (కదిరి,ఎస్ఆర్ఓ నందు రిజిష్టర్డు అయినది)తో సహా సదరు బ్యాగు గాని పోగొట్టుకున్నది. ఎంత వెతికిన ఇంత వరకు సదరు బ్యాగు, రిజిష్టర్డు పత్రము గాని లభించలేదు. కావున, ఎవ్వరికయినను, సదరు బ్యాగు మరియు సదరు విక్రయ పత్రము లభించివుండిన యెడల, నాకు గాని, నాకక్షదారురాలుకు గాని అందజేయవలసినదిగా కోరడమైనది.**

**కదిరి**

**(ఎన్.సత్యనారాయణగుప్త )**
**16-2-26.**
**అడ్వకేట్,**
**కదిరి. 9440017336.**





# ఓం నమః శివాయః

(మొదటి పేజీ తరువాయి)

కూడా భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా భక్తులు ఉపవాసదీక్ష చేపట్టి రాత్రంతా భజనలు, భక్తి పాటలు, శివనామస్మరణతో జాగరణ చేశారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని జంబుకేశ్వర స్వామి, మండలంలోని పశుపతి నాథస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కరెన్సీ నోట్ల ప్రత్యేక ముస్తాబులో శ్రీ కాశి విశ్వేశ్వరుడు



**పోటెత్తిన భక్తజనం**

**శివ నామ స్మరణలతో మారుమూరోగిన దేవాలయాలు**

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ శ్రీ కాశి విశ్వేశ్వ రుడిని ఆలయంలో కరెన్సీ నోట్లతో శివ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించారు. మహాశివరాత్రి ని పురస్కరించుకొని భక్తులు శివాలయాలకు వేకువజాము నుండే తండోపతండాలుగా వచ్చి భక్తుల స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ పుల్లయ్య ఎస్సైలు రాంప్రసాద్, గోవిందు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## పయ్యావుల సోదరులు ఆలయ ముఖ ద్వారం నిర్మాణానికి వితరణ

**దాతృత్వం చాటుకున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, శీనప్ప**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర దేవాలయం ముందర భాగంలో ముఖ ద్వారం నిర్మించడానికి ఎంత ఖర్చైతే అంత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీనప్ప ఇవ్వడం జరుగుతుందని టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య తెలిపారు. శ్రీ రామేశ్వర ఆలయం చరిత్ర, ఆలయ విశిష్టత గురించి ఆర్థిక మంత్రి సోదరులు తెలుసుకొని, శ్రీ రామేశ్వర స్వామి పై ఉన్న భక్తితో, ముఖ ద్వారం నిర్మాణానికి ఎంత ఖర్చు అయితే అంత ఇస్తామని మంత్రి తెలిపారని టిడిపి నాయకులు తెలిపారు.

# శివరాత్రి వేళ.. పురాతన శివాలయాల్లో భక్తుల సందడి





కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : పట్టణంలోని పురాతన శివాలయాలు మహాశివరాత్రి సందర్భంగా భక్తి రసంతో కలకలలాడాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. శివాలయాల ప్రాంగణాలు దీపాలంకరణలతో పుష్ప గుచ్చలతో అందంగా ముస్తాబయ్యాయి. మహాశివరాత్రి రోజున శివయ్యకు చేసే ఆరాధనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. పట్టణంలోని పాత శివాలయాలు చారిత్రక, ప్రాసత్యంతోపాటు ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలిచాయి. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ దేవాలయాలు స్థానిక భక్తుల విశ్వాసానికి ప్రతీకలుగా కొనసాగుతున్నాయి. ఈ దేవాలయాల్లో శివరాత్రి జాగరణ రాత్రి ఈశ్వరునికి నాలుగు ప్రహారాలుగా పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. రుద్రాభిషేకాలు, లింగార్చనలు భక్తులను ఆకట్టుకొంటాయి. పాలాభిషేకం, పంచామృతా భిషేకం, బిల్వ దళార్చనలు ఘనంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్ఛలల మధ్య శివ నామ స్మరణతో ఆలయాలు మర్మోగాయి. శివరాత్రి సందర్భంగా యువత, మహిళలు, వృద్ధులు, పెద్ద సంఖ్యలో దేవాలయాలను చేరుకొని, భజనలు, కీర్తనలు శివతాండ స్తోత్ర పట్టణాలతో దేవాలయాల అంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నాయి. హర హర మహాదేవ అనే నినాదాలు పట్టణమంతా ప్రతిధ్వనించాయి. శివరాత్రి సందర్భంగా కళ్యాణదుర్గం పురాతన శివాలయాలు భక్తి భావంతో కలకలలాడి ఆధ్యాత్మిక కాంతిని వేద జల్లుతాయి అని భక్తుల విశ్వాసం, సాంప్రదాయం కలిసిన ఈ పండుగ పట్టడానికి ప్రత్యేక తెచ్చిందని ఇక్కడి భక్తులు విశ్వసిస్తారు.

# శివాలయాల్లో మహా శివరాత్రి శోభ





**వేడుకగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం**

**ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణతో పరమశివునికి మొక్కులు సమర్పించిన భక్తులు**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : శంభో శంకర, హర హర మహాదేవ, కైలాస వాస, పరమేశ్వర, హరోం హర అంటూ భక్తుల శివనామ స్మరణతో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాలు మార్మోగాయి. పట్టణముతో పాటు మండల వ్యాప్తంగా విశ్వా వాసు నామ సంవత్సరం మాఘ మాసం బహుళ త్రయోదశి ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా అన్ని శివాలయాల్లో మహాశివరాత్రి శోభ నెలకొంది. శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులు ఉదయం నుంచి శివాలయాలకు వరుస కట్టారు. పరమశివుని దర్శించుకుని స్వామి పూజల్లో పాల్గొని తరించారు. పట్టణంలోని గవి మఠం 8వ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ జగద్గురు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆజ్ఞ మేరకు గవి మఠం సిద్దేశ్వరాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి, గవి మఠం సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ భక్తుల దర్శనార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు విరూపాక్షి గవి సిద్దేశ్వరునికి ఉదయాన్నే 5 గంటలకు సుప్రభాత సేవ, 5.30 నుంచి 7.30 గంటల వరకు స్వామికి రుద్రాభిషేకం, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ నిర్వహించారు. తదుపరి రాత్రి 11 నుంచి 12 గంటల వరకు బిల్వార్చన, లింగోద్భవము తగనంతరం 1.00 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు భజన కార్యక్రమాలు భక్తిశ్రద్ధతో జరిపారు. పట్టణంలోని పురాతన మల్లేశ్వర ఆలయంలో మల్లేశ్వరుని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. స్థానిక కామన్న కట్ట వద్ద వెలిసిన నీలకంఠేశ్వర ఆలయంలో వెలసిన నీలకంఠేశ్వర స్వామిని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకున్నారు. కొండపైన వెలసిన సోమప్ప దేవాలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన శోభను సంతరించుకుంది. భక్తులు పెద్ద ఎత్తున హాజరై కొండపై ఉన్న బడే సోమప్పను దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. మండలంలోని పెద్ద ముష్టూర్ గ్రామంలో వెలసిన పురాతన శ్రీ సిద్దేశ్వరాలయానికి భక్తులు మహాశివరాత్రిని పురస్కరించుకుని పెద్ద ఎత్తున తరలివచ్చి సిద్దేశ్వరుని దర్శించుకున్నారు. రాత్రి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం దిగువన వెలసిన శ్రీ మాణిక్యాంబ ఉమామహేశ్వర దేవాలయంలో శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి ఆశీస్సులతో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, రామకృష్ణ మహా శివునికి వేకువ జామునే ప్రత్యేక పూజలు జరిపారు. మహాశివరాత్రి పురస్కరించుకొని ఉమామహేశ్వరునికి మహన్యాస రుద్రాభిషేకం, బిల్వార్చన, మహా మంగళహారతి, భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ నిర్వహించారు. స్వామి దర్శనార్థం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ తో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలు విద్యుత్ దీపాలంకరణతో నూతన శోభనం సంతరించుకున్నాయి. ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది, ఎస్సై జనార్దన్ నాయుడు పోలీస్ సిబ్బందితో మహాశివరాత్రి పండుగ సందర్భంగా పట్టణంలోని అన్ని శివాలయాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక నిఘా ఉంచినట్లు సీఐ మహానంది తెలిపారు.

# సేవాలాల్ చరిత్ర ఆదర్శనీయం



ప్రత్యేక పూజల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్



మహాభోగ్ కార్యక్రమంలో మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న యంపి

**ప్రత్యేక పూజలో మంత్రి, యంపి**

**సేవాఘడ్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం**

గుత్తి, మేజర్ న్యూస్ : బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర ఎంతో ఆదర్శనీయమైనదని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, యంపి అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మండలంలో సేవాఘడ్ నందు జరుగుతున్న సేవాలాల్ 287జయంత్యుత్సవాల ముగింపు వేడుకలకు మంత్రి సత్య కుమార్ యాదవ్, యంపి అంబిక లక్ష్మీనారాయణ, గుత్తి పామిడి ఇంచార్జీ గుమ్మ నూరు ఈశ్వర్ హాజరైయ్యారు విచ్చేసిన వారికి ట్రస్టు అధ్యక్షుడు జగన్నాథ్ రావు రవీంద్ర నాయక్ అశ్వర్ధ నాయక్ పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సెవాలాల్ ఆలయం మాతా జగదాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు వేకువజామున ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్ స్వామి వారికి ప్రత్యేక అలంకరణ సుప్రభాతం హోమం మహా మంగళహారతి తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఎదురుగా మహాభోగ్ కార్యక్రమం చేశారు. అలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఎంపీ మాట్లాడుతూ సేవా గడ్ సందర్శించుకోవడం తాను ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఈ పుణ్యక్షేత్రానికి బంజారా సమాజం వేలాదిగా తరలిరావడం శుభపరిణామన్నారు. దేశవ్యాప్తంగా 20 కోట్ల దాకా ఉన్న బంజారాలు అన్ని రంగాలలో రాణించాలని ఎంపీ తెలిపారు. బంజారాలు చేడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తును పొందాలని ఎంపీ ఆకాంక్షించారు. గత ప్రభుత్వం గిరిజన బంజారాలకు ఎలాంటి ప్రోత్సాహం అందించలేదని ప్రస్తుతం సేవా గడు ఉత్సవాలకు అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి సుమారు రూ.50 లక్షల రూపాయల దాకా నిధులు మంజూరు చేయడం పట్ల ప్రభుత్వానికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో తాను సేవాగడ్ లో ఎంపీ నిధుల నుండి సుమారు రూ.10లక్షల వ్యయంతో భోజనశాల నిర్మాణానికి అందించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామన్నారు. బంజారాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విద్య వల్లనే అభివృద్ధి సాధ్యమవుతుందని గిరిజన బంజారా కుటుంబంలోని పిల్లలు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ పుణ్యక్షేత్రం మరింతగా అభివృద్ధి అవుతుందని ఎంపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు కేశవ నాయక్, శంకర్ లాల్, సుబ్రహ్మణ్య నాయక్, శేఖర్ నాయక్, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, డి.ఎస్.పి శ్రీనివాసులు, గుత్తి తహాసిల్దార్ పుణ్యవతి, డిటిడబ్ల్యు శ్రీనివాసరావు, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం..

ఏడు శిరస్సు ల నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్.... నేడే బ్రహ్మరథోత్సవం...



**లేపాక్షి మేజర్ న్యూస్ :** లేపాక్షి ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఘనంగా రెండవ రోజున శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా ఉదయం దేవతామూర్తులకు అభిషేక అర్చనలు , ఆ తర్వాత ఏడు శిరస్సుల నాగేంద్రుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు, జిల్లా కలెక్టర్ ఏ ఏడ శిరస్సుల నాగేంద్రనికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది, అదేవిధంగా ఆలయంలో ఏర్పాటుచేసిన కళ్యాణోత్సవం వైభవంగా సాగింది, ఈ కళ్యాణోత్సవం లో కలెక్టర్ శ్యాంసుందర్ , చైర్మన్ రమానందన్ ,ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు, ఈ కల్యాణోత్సవ కార్యక్రమం తిలకించడానికి వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు, ఈ కళ్యాణోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది , కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు, విద్యార్థులకు సెలవులు ఇవ్వడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరైనారు. నేడు బ్రహ్మరథోత్సవం బ్రహ్మోత్సవాలు సందర్భంగా మూడవ రోజున ఉదయం 8 గంటలకు అభిషేక అర్చనలు, 10 గంటలకు రథసంప్రోక్షణ, 11 గంటలకు ధవనోత్సవము, 1 గంటకు బ్రహ్మరథోత్సవం కార్యక్రమం ఉంటుందని ఈవో నరసింహామూర్తి తెలిపారు , ప్రతి ఒక్కరూ 12 గంటలకు ఆలయం వద్దకు చేరుకొని రథోత్సవం కు సహకరించాలని ఆయన కోరారు.









# మార్మోగిన శివనామ స్మరణ

## శివాలయంకుపోటెత్తిన మహిళా భక్తులు



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** శివ నామస్మరణను స్మరిస్తూ..భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో శివరాత్రి పర్వదినం పరమశివుని దర్శనం కోసం శివాలయాల ముందు అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరారు.ఆలయంలో తెల్లవారుజామున లింగోద్భవునికి అత్యంత పవిత్ర అభిషేకాలు, రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు, విశేష అలంకరణ గావించారు. శివార్చకులు భక్తులకు శివపు రాణం పఠించారు.సాయంత్రం నంది వాహనంపై తిరుమాడ వీధుల్లో గ్రామో త్సవం నిర్వహించారు.శివరాత్రి పర్వదినం శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని కనులారా వీక్షించడానికి భక్తులు అత్యధికంగా పాల్గొన్నారు. భక్తులు ఉపవాసం దీక్షలు చేసి రాత్రి జాగరణలో శివణామభజనలో పాల్గొన్నారు. శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సహకారంతో శివాలయం అత్యంత సుందరంగా పలు రకాల పండ్లు, పుష్పాలతో అలంకారం చేశారు. అర్చకులు భక్తులకు స్వామి వారికి గోత్ర నామాలపై పూజలతో దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు కల్పించి అర్చకులు, శివయ్య ఆశీస్సులు పొందారు.శ్రీ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఈఓ భక్తదులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. శివరాత్రి పర్వదినం కావడంతో కదిరి పరిసర ఆలయాలు భక్తజనసందోహంతో నిండిపోయాయి. ఆలయాల ముందు ట్రాఫిక్ సమస్యలు రాకుండా పోలీసులు వాహన దారులకు దారి మళ్లించారు.

# శ్రీ సిద్దేశ్వర స్వామి అన్నదాసోహంకు 101 సంచుల బియ్యం వితరణ

**అమరాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన హేమావతి షైవక్షేత్రం శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఏడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయి. అందులో భాగంగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు అన్నదాసోహమున అన్న ప్రసాదము స్వీకరించుటకు వచ్చు వారి కోసం 101 బ్యాగుల బియ్యాన్ని



సహకరిస్తున్నటువంటి మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి వారి సోదరులు గుండుమల జయప్ప, గుండుమల చంద్రప్ప వారి చేతుల మీదుగా హేమావతి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పంచాయతీ అధ్యక్షుడు తిప్పజ్జ, మాజీ సర్పంచ్ కుమారస్వామి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరే గౌడు, తెలుగుదేశం పార్టీ నాయకుడు రామచంద్రప్ప, ఎంపీటీసీ ఓంకార స్వామి, తెదేపా క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి లతో కలిసి శ్రీ సిద్దేశ్వర స్వామి అన్నదాతోహ నిర్వాహకులకు 101 సంచుల బియ్యాన్ని అందించారు. అన్నదాసోహ నిర్వాహకులు యశ్వత్ నారాయణ శెట్టి వారికి దేవుని ఆశీస్సులు అందించాలని కోరుకుంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

## స్వయంగా రథం లాగి ఉత్సవాలను ప్రారంభించిన మంత్రి



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని శివానగర్ శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం నిర్వహించిన రథోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో రాష్ట్ర వైద్య ఢ ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ముందుగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథానికి అర్చన చేసి, స్వయంగా రథం లాగి రథోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి, భక్తి గీతాలు, హరహర మహాదేవ శబ్దాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు భక్తి శ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని రథోత్సవాన్ని వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శు



భాకాంక్షలు తెలియజేశారు. పరమ శివుడి కృపతో ప్రతి కుటుంబం ఆయు రారోగ్యాలతో, ఐశ్వర్యసం పదల తో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రార్థిం చారు. మహాశివరాత్రి పర్వ దినం మనలో ఆధ్యాత్మిక చైతన్యం పెం పొందించి, ధర్మ మార్గంలో నడిచే స్ఫూర్తిని కలిగించాలని ఆకాం క్షించారు.

# శ్రీ వీరభద్ర స్వామికి జ్యోతులు మోసిన గ్రామస్తులు



**లేపాక్షి మేజర్ న్యూస్:** శివరాత్రి బ్రహ్మో త్సవాలు సందర్భంగా లేపాక్షి ఆలయంలో వెలిసిన శ్రీ వీరభద్ర స్వామికి గ్రామస్తులు జ్యోతులు తో ఊరేగిం పుగా రావడం జరి గింది, వారి వారి ఇళ్ల వద్ద నుండి ఉపవాస దీక్షలతో ఆలయంలోని వీరభద్ర స్వామి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అదేవిధంగా దుర్గాదేవి కి కూడా పూజలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని రాగానిపల్లిలోని ఉమామహేశ్వర ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.ఉదయం 5 గంటలకే లింగాభిషేకం తో ప్రారంభమైన ఈ కార్యక్రమం అనంతరం నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన అశేష భక్త జనులు శివ కళ్యాణాన్ని వీక్షించి తరించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు శివపార్వతుల విగ్రహాలు గ్రామోత్సవంగా ఊరేగించారు. ఏడు గంటలకు మీనాక్షి చే ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. రాత్రంతా భక్తులు భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జాగరణ చేశారు. కార్యక్రమంలో భక్తాదులు రాగానే పల్లి గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు. శివనామ స్మరణ తో మారుమోగిన ప్రసిద్ధ భవాని ఆశ్రమం నల్లమాడ మండలం వంకరకుంట గ్రామం భవాని ఆశ్రమం వద్ద శివరాత్రిని పురస్కరించుకుని ప్రసిద్ధ పురాతన శివాలయం శివనామ స్మరణతో మారుమోగింది. మండల నలుమూలల నుండి వచ్చిన భక్తులతో రాత్రి వరకు శివా లయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా నిర్వహించిన అభిషేక కార్యక్రమం లో గ్రామ పెద్దలు మాజీ డీసీఎంఎస్ కేశవరెడ్డి, మాజీ సర్పంచ్ జయంత్ రెడ్డి, చంద్ర రెడ్డి, మంజు రెడ్డి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కుటుంబ సభ్యుల పేరుపై అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ఆదివారం మహా శివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని శివాలయాలలో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్థానిక శ్రీ గణేశా హరిహర దేవాలయంలో శివరాత్రి సందర్భంగా ఆదివారం తెల్లవారు జాము నుంచి సోమవారం తెల్లవారి వరకు స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలతో కొలువైన భవాని శంకర్ స్వామిని పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి దర్శించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన స్వామి వారికి అత్యంత ఇష్టమైన అభిషేకాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన, శివరాత్రి జాగారంలో పాల్గొన్న కష్టాలు తొలగి మోక్షం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని పూజారి రఘునాథ శాస్త్రి తెలిపారు. శివరాత్రి సందర్భంగా భవాని శంకర్ స్వామి నగర సంకీర్తన, లింగోద్భవ సమయంలో మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం పంచ సూక్తలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామివారి కరుణకు పాత్రులు అవ్వడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామిని దర్శించుకొని అభి షేకాలు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు తెలిపారు.



# కోనేటి శివాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు

**తాడిమర్రి, మేజర్ న్యూస్:** -మండల కేంద్రంలోని అత్యంత పురాతనమైన, ప్రసిద్ధి గాంచిన కోనేటి శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక ఉత్సవాల్లో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. శనివారం ఆలయానికి విచ్చేసిన మంత్రికి అర్చకులు మామిళ్ళపల్లి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో 'పూర్ణకుంభం'తో ఘన స్వాగతం పలికారు. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంత్రి సత్యకుమార్ స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక అర్చనలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులు ఆయనకు వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందజేశారు. లోక కళ్యాణం కోసమే ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన పలువురు కీలక నేతలు పాల్గొన్నారు: ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గంగులకుంట గోపాల్ రెడ్డి బిజెపి మండల కన్వీనర్. దేవర రామ్మోహన్ , యర్రమాల బాస్కర్ గౌడ్, దాసరి నాగేంద్ర , పోతలయ్య బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల నాయకులు మరియు



భారీ సంఖ్యలో కార్యకర్తలు. మహాశివరాత్రి సందర్భంగా కోనేటి శివాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. మంత్రి పర్యటన దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# రామగిరిలో రూ. 40 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

**-ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు స్థానికులు కృతజ్ఞతలు**
**-అభివృద్ధి టిడిపితోనే సాధ్యం మండల ఉపాధ్యక్షుడు**
**ఎస్ ఆంజనేయులు విశ్వనాథ్ యాదవ్**

**రామగిరి: మేజర్ న్యూస్** మండల కేంద్రంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారంతో, సుమా రు రూ. 40 లక్షల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ముఖ్యంగా రామగిరిలోని అక్కమ్మ గుడి ప్రాంతంలో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూమి పూజ నిర్వహణ: ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు ఎస్. ఆంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షులు విశ్వనాథ్ యాదవ్, పూజారి అక్కులప్ప తదితరులు పాల్గొని శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు.

**ప్రజల కృతజ్ఞతలు:** గ్రామంలో దశాబ్దాలుగా ఉన్న రహదారి సమస్యను గుర్తించి, నిధులు మంజూరు చేయించినందుకు పరిటాల సునీతమ్మకు రామగిరి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





నాణ్యమైన పనులు: పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పెనుకొండలో క్షయవ్యాధి నివారణ కార్యక్రమం

**మంత్రి సవితమ్మ చేత పౌష్టిక ఆహారం పంపిణీ**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలోని మంత్రి క్యాశీపు కార్యాలయంలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం (ఎన్టిఈపి) ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులకు మంత్రి పౌష్టిక ఆహార కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ క్షయ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు, మందులు అందిస్తున్నదని తెలిపారు. రోగులు నిర్దేశించిన కాలం పాటు మందులు క్రమం తప్పకుండా తీసుకుంటే పూర్తిగా కోలుకోవచ్చని సూచించారు. సరైన పోషకాహారం, పరిశుభ్రత, వైద్యుల సూచనలు పాటించడం ద్వారా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని, ఇతర ఖర్చుల కోసం



ప్రభుత్వమే ప్రతి నెల 1000 రూపాయలు అందజేస్తుందని మంత్రి సవిత తెలిపారు. ప్రభుత్వం క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని సమాజాన్ని ఆరోగ్యవంతంగా మార్చడంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు రోగులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని లయోలా పాఠశాల విద్యార్థులు అబాకస్ పోటీల్లో మంచి ప్రతిభను కనపరచడం జరిగిందని పాఠశాల కరెస్పాండెంట్ శంకర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబాక పోటీలు విజయవాడలో నిర్వహించగా అక్కడ స్టేట్ లెవెల్ అబాకస్ పోటీల్లో మా పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపి ఛాంపియన్స్ గా నిలవడం జరిగిందని తెలిపారు. మా లయోలా పాఠశాల లో నాలుగో తరగతి విద్యార్థి రితిక జూనియర్ లెవెల్ లో ఛాంపియన్గా, ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థి షేక్ మోహసిన్ సీనియర్ లెవెల్ స్టేట్ సెకండ్ ప్రైజ్ సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ, తోటి విద్యార్థులు ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.




## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శ

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆర్ కొట్టాల గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు జానకి వాళ్ళ సోదరి లక్ష్మీ దేవమ్మ అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. ఈ విషయం ఆలస్యంగా తెలియడంతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు, నాయకులు స్వగ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి చంద్రమౌళి, ఈ చిన్నప్పయ్య, మార్కెట్ డైరెక్టర్ సింగిల్ విండో అధ్యక్షులు వీరాంజనేయులు, వాల్మీకి చిరంజీవి, గుత్తా శ్రీనాథ్ చౌదరి, పవన్ కుమార్, ఈ సీ హరీష్,మాజీ ఎంపీటీసీలు చంద్రశేఖర్, చెన్నకేశవులు, అక్బర్ కిష్టప్ప నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శివ మహోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

**- అరుణాచలేశ్వరుని దివ్య కళ్యాణం వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే**
**- చల్లా లక్ష్మీప్రసాద్ ను అభినందించిన ఎమ్మెల్యే**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** :అనంతపురం నగరంలో ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శివ మహోత్సవంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎం.ఎస్.రాజు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్నారు. నగరంలోని శ్రీనగర్ కాలనీలో 10వేల 8వందల శివలింగాలు, రుద్రాక్షలతో మహా అభిషేక కార్యక్రమం వైభవంగా సాగింది. అభిషేక కార్యక్రమంతో పాటు శ్రీ అరుణాచలేశ్వరుని దివ్య కళ్యాణ వేడుకను వారు వీక్షించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా ఇంత పెద్ద ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇన్ని వేల మందితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సాధారణ విషయం కాదన్నారు. ఆధ్యాత్మిక భావం పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన చల్లా లక్ష్మీప్రసాద్ దంపతులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.



## పేద ముస్లింలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**విద్య వైద్య మసీదులకు ఆర్థిక సహాయం**

గోరంట్ల, మేజర్ న్యూస్ : రంజాన్ పండగ పురస్కరించుకొని పేద ముస్లిం లకు అలైకర్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా నిత్యవసరం వస్తువులు పంపిణీ చేశారు. ఊర్దు పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమనికి ట్రస్ట్ చైర్మన్ అన్సర్ అలీ ఖాన్ హాజరై మాట్లాడుతుగత 40 సంవత్సరాల నుండి పేదలకు రంజాన్ పండుగ సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని కదిరి ఓడిసి గోరంట్లలో చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయుడు ఫైరోజ్ అహ్మద్ ఆధ్వర్యంలో దాదాపుగా 150మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్షద్ అలీఖాన్, మౌలానా అబ్దుల్ ఖాదిర్, మౌలానా షఫీ ఉల్లాసబ్ సదర్ జమేతులు ఉలిమాయేహింద్, ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయుడు మసీవుల్లా, ట్రస్టు సభ్యులు అయినటువంటి నజీర్ అహ్మద్ నిజాముద్దీన్, బ్రాడ్ వే స్కూల్ హెడ్మాస్టర్ గౌస్ బాషా పూర్వపు విద్యార్థులు అయినటువంటి యూసుఫ్ మరియు ఇలా హి పాల్గొన్నారు. సరుకులు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆలయానికి విరాళం అందించిన చిలకం..

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని రామ్ నగర్ లో గల శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి సమేత జల లింగేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, సతీమణి ఛాయాదేవితో కలిసి ఆలయానికి వెళ్లి అర్చకులు ద్వారా ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి ఆలయ అభివృద్ధి కోసం దంపతులు ఆలయ కమిటీ వారికి రూ.10,016లను విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు దంపతులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలను తెలియజేశారు.



## ఘనంగా జరిగిన మహాశివరాత్రి వేడుకలు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శివానగర్లో గల శ్రీ బచ్చు నాగంపల్లి కాశి విశ్వనాథ స్వామి ఆలయంలో కార్తీకమాసమును పురస్కరించుకొని మహాశివరాత్రి పర్వదినాన అత్యంత వైభవంగా మహాశివరాత్రి వేడుకలను అర్చకులు భరత సింహ శర్మ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా శివలింగానికి ప్రత్యేక పూజలు, అర్చనలతో పాటు అభిషేకాలను, రుద్రాభిషేకము, ఏకవార రుద్రాభిషేకం, విశేష భస్మాభిషేకం కూడా అర్చకులు, భక్తాదుల నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తాదులు తండోపతండాలుగా తరలివచ్చారు. అనంతరం స్వామివారిని ప్రత్యేక రథములో ఆశీనులు చేసి పట్టణ పురవీధులలో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించి అర్చకులు ద్వారా ఆశీస్సులను పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.





# తిమ్మమాంబ దర్శనానికి పోటెత్తిన భక్తులు

**కదిరి ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక ఏర్పాట్లు**
**భక్తులను మంత్రముగ్దులను చేసిన అదిలాబాద్ గుస్సాడి నృత్యం, భరతన్యాటం**
**కదిరి నుంచి తిమ్మమ్మమర్రిమానుకు స్పెషల్ బస్సులు**



**కదిరి, మేజర్‌న్యూస్ :** నంబులపూలకుంట మండలంలోని తిమ్మమ్మమర్రిమాను వద్ద తిమ్మమాంబ ఉత్సవాలు అత్యంత వైభవంగా శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం మహా శివరాత్రి పర్వదినం సందర్బంగా మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించడం జరుగుతోంది. ప్రపంచ ప్రఖ్యాంతి గాంచిన తిమ్మమ్మమర్రిమాను వద్ద జరిగే ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ భావించారు. ఆపై ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లను గావించారు. దీంతో కదిరి ప్రాంతంలోని భక్తులే కాకుండా ఉమ్మడి అనంతపురం, అన్నమయ్య, కడప జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అశేషంగా తరలివచ్చిన భక్తులతో తిమ్మమ్మమర్రిమాను ప్రాంతం క్రిక్కిరిసింది. ఇషా పౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా సాగనున్నాయి. తిమ్మమ్మమర్రిమాను విద్యుత్ దీపా కాంతుల దగదగా మెరిసిపోయింది. ఆదివారం రాత్రి తిమ్మమాంబ జీవితచరిత్ర కథ, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగానే రాత్రంగా భక్తులు జాగరణ చేశారు.



**తిమ్మమాంబ రథం లాగిన ఎమ్మెల్యే కందికుంట :** అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి తిమ్మమాంబ రథోత్సవం అత్యంత వైభవంగా సాగింది. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆలయంలో పూజలు నిర్వహించి, ఆపై రథోత్సవాన్ని లాగడంజరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కదిరి ఆర్డీఓ వీవీఎస్ శర్మ, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఆకట్టుకొన్న గుస్సాడి నత్యప్రదర్శన :** భక్తుల కాలక్షేపం కోసం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అదిలాబాద్‌కు చెందిన గుస్సాడి నృత్యం, హిమాన్ష శాస్త్రీయ భరత



న్యాటంతో ప్రజలను మంత్రముగ్దులను చేసింది. అలాగే ఆదివారం రాత్రి ఈషాపౌండేషన్ ఆధ్వర్యంలో పల్లకిసేవ, రుద్రాభిషేకం, ఇతర కార్యక్రమాలను నిర్వహించారు.

**భక్తులకు విరివిగా అన్నదానం :** తిమ్మమాంబ ఉత్సవాల్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ అన్నదానం చేశారు. ఎమ్మెల్యేకందికుంట వెంకటప్రసాద్ పిలుపుమేరకు అశేషంగా జనం తరలిరావడం జరిగింది. భక్తులకు ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశ్యంతో ఆలయ పరసరాల్లో పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించగా.. ప్రతి ఒక్కరూ భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నదానం చేస్తే అది ఒక్క ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సాధ్యమని.. పలువురు ఎమ్మెల్యే కందికుంటను పొగడ్తలతో ముంచెత్తారు.

**తిమ్మమ్మమర్రిమానుకు ప్రత్యేక బస్సులు :** కదిరి ఆర్టీసీ బస్టాండ్ నుంచి తిమ్మమ్మమర్రిమాను వద్దకు మూడు రోజుల పాటు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు కదిరి డిపో మేనేజర్ రామక్రిష్ణ తెలిపారు. తిమ్మమాంబ దర్శనం కోసం అధిక వెళ్లడం జరుగుతుందని, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాలతో స్పెషల్ బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు. అలాగే సోమవారం కూడా బస్సులు నడపడం జరగుతుందన్నారు.

## చంద్రకళకు డాక్టరేట్ ప్రదానం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం కాట్నేకాల్వ గ్రామానికి చెందిన ఎం.చంద్రకళకు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. పుల్లలరేవు కృష్ణయ్య, ముత్యాలక్క దంపతుల కుమార్తె చంద్రకళ ఎస్కేయూలో ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.వి.లక్ష్మయ్య పర్యవేక్షణలో వాతావరణంలో బ్లాక్ కార్బన్, గాలి నాణ్యత పర్యవేక్షణ కోసం రాస్ప్బెరి పీఐ, ఆర్డుయినో ఆధారిత ఆటోమేషన్ వ్యవస్థను రూపొందించి, మెషిన్ లెర్నింగ్ సాంకేతికతలను వినియోగించడంపై పరిశోధన చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఐదుకంటే ఎక్కువ పరిశోధన పత్రాలను ప్రచురించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, వర్క్‌షాప్‌లలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.చంద్రకళ మాట్లాడుతూ తన పరిశోధన మార్గదర్శకులు ప్రొఫెసర్ ఎం.వి.లక్ష్మయ్య తోపాటు పరిశోధనలో సహకరించిన ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ విజయభాస్కరరావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నేషనల్ అట్మాస్ఫరిక్ రీసెర్చ్ లేబరేటరీ సంస్థకు, యూజీసీకి తన పరిశోధన ప్రయాణంలో సహకరించిన ఇతర అధ్యాపకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తన కుటుంబ సభ్యుల నిరంతర ప్రోత్సాహం, సహకారం, ఆశీస్సుల వల్లే ఈ విజయాన్ని సాధించగలిగానని చంద్రకళ పేర్కొన్నారు.

## ఘనంగా రథోత్సవం.. శివపార్వతుల ఊరేగింపు



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని భైరసముద్రం గ్రామం లో శివరాత్రి సందర్బంగా ఆదివారం గ్రామ వీధుల గుండె శివపార్వతులను వ్రతం మీద ఊరేగించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో శివపార్వతిలో మూడేళ్ల తిలకించడానికి తండోపతం శివభక్తులు వచ్చారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

### రూ.21,110 నగదు,52 పేక ముక్కలు స్వాధీనం

**పుట్లూరు మేజర్ న్యూస్:** తాడిపత్రి రూరల్ పోలీసులు 9 మంది పేకాటరాయుళ్లను ఆదివారం అరెస్టు చేశారు.పోలీసుల వివరాల మేరకు మండల పరిధిలోని పెద్ద పోలమడ గ్రామ పరిసరాల్లో పేకాట స్థావరంపై రూరల్ పోలీసులు దాడులు నిర్వహించినట్లు రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు. దాడుల్లో భాగంగా ఆరుగురు ని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.21,110నగదు ,52 పేక ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



## U-12 క్రికెట్ జిల్లా జట్టుకు తాడిపత్రి క్రీడాకారులు ఎంపిక



**పుట్లూరు, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణానికి చెందిన క్రీడాకారులు ఖ-12 జిల్లా జట్టుకు ఎంపిక అయినట్లు తాడిపత్రి ఆర్డిటి కోచ్ భార్గవ్ ఆదివారం తెలిపారు. అనంతపురంలో ఆర్డిటి స్టేడియం లో శనివారం జరిగిన అండర్ 12 క్రికెట్ ప్రాబ్లమ్స్ లో హన్సిక్ రెడ్డి, కార్తీక్ అశ్వర్ద్, షేక్ అఫీజ్ మంచి ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపీ కావడం జరిగింది. హన్సిక్ రెడ్డి జిల్లా జట్టుకు కెప్టెన్ గా నిర్వహించడం జరిగింది. ఈనెల 16 తేదీ నుంచి 20 వరకు జరిగే అండర్ 12 సౌత్ జోన్ కడపలో జరిగే టోర్నమెంట్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. జిల్లా జట్టుకి ఎంపికైనందుకు ఏ.టీ.ఎల్ లలిత, తాడిపత్రి సెక్రటరీ సాదిక్ వలి, క్రికెట్ కోచ్ భార్గవ్ సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## కాశి విశ్వేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీ కాశి విశ్వేశ్వర స్వామిని శింగణమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు.పవిత్రమైన మహాశివరాత్రి సందర్భంగా మీ కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని పరమేశ్వరుడిని ప్రార్థిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రికెట్ టోర్నీ విజేత మడకశిరజట్టు

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఈనెల 13 నుండి 15వ తేదీ వరకు శివరాత్రి పండుగ సందర్భంగా హలుకూరు క్రికెట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ను మడకశిర జట్టు కైవసం చేసుకుంది. రన్నర్ జట్టుగా హలుకూరు జట్టు నిలిచింది. ముఖ్య అతిథులుగా అమరాపురం తెలుగుదేశం యువ నాయకుడు శివకుమార్ యాదవ్, హనుమంత రెడ్డి, జయకుమార్, నాగభూషణ్, వివేక్, సతిష్ తదితరులను నిర్వాహకులు కిషోర్, గురుపాద, సాగర్, నాగరాజు, ఓంకార్ లు సన్మానం చేశారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రథమ బహుమతి దాతఅమరాపురం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్ ఆధ్వర్యంలో 25 వేల రూపాయలు మడకశిరా జట్టుకు,ద్వితీయ బహుమతి దాత హలుకూరు పంచాయతీ మాజీ టిడిపి కన్వీనర్ చన్న బసప్ప ఆధ్వర్యంలో15వేలు హలుకూరు జట్టు కుఅందజేశారు. అదేవిధంగా టోర్నమెంట్ నందు భోజన వసతిని బోడన్న గారి మహేంద్ర, టీ షర్టు దాతలు మాజీ ఎంపీటీసీ శివకుమార్, మాజీ డీలర్ నాగరాజు, మాజీ డీలర్ శ్రీనివాసులు, మైక్ సెట్ దాతలు ఫిరంగి నాయక గారి ప్రభాకర్,షీల్డ్ దాతలు బంగే గౌడ్ గారి మంజు, సతీష్ లు, కిట్ దాత కెప్టెన్ డ్రిప్ ఇరిగేషన్ డీలర్ వివేక్, షామియానా దాత ఉద్దప్ప గారి హనుమంతరాయ, దివాకర్, గ్రౌండ్ క్లీనింగ్ సహాయకులు శంకర్, జెసిబి ఎస్ చిద వీడి సహకారంతో మరియు మహేంద్ర గ్రానైట్స్ యజమాని నాగభూషణ్, హనుమాన్ ఫర్టిలైజర్స్ యజమాని ఈ నాగరాజుల మరియు హలుకూరు గ్రామ ప్రజలు మరియు యువకులసహకారంతో నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**మడకశిర, రూరల్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సహకారంతో మండల పరిధిలోని కల్లుమర్రి గ్రామం లో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గ్రామస్థులు ఘనంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెదేపా మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు హాజరయ్యారు. తొలుతగా అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు, గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. "అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్థాపనే ధ్యేయంగా పనిచేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలన్నారు.గ్రామం లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కావడం మనందరికీ గర్వకారణమన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ, విద్య మరియు సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మడకశిర తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నాగరాజు, గ్రామ పెద్దలు నరసన్న,పెద్ద మూర్తి, మధుసూదన గౌడ్ , నారాయణప్ప, రంగనాథ్, మోహన్, మల్లికార్జున,భాద్రి,శివప్ప, మారుతీ దళిత నాయకులు గోవిందప్ప, నరసింహాప్ప, రామాంజప్ప, హనుమంతు, అనిల్, శంకరప్పా ప్రజలు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక కేంద్రంగా వీరనారాయణ స్వామి పరుషమానుల ప్రాంతం

-వీరనారాయణ స్వామిని దర్శించుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :**మహిమాన్వితుడు వీరనారాయణ స్వా మి శివరాత్రి పర్వది నాలలో కొలువయ్యే పరుషమానులను ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపడతామని, స్వామి వారి చల్లని దీవెనలు కరుణాకటాక్షాలతో ప్రజలు ఆయురారోగ్యాలతో పాడిపంటలతో శాంతి సామరస్యాలతో జీవించాలని సత్య కుమార్ యాదవ్ ఆకాంక్షించారు. మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా మండల పరిధిలోని సంకేపల్లి సమీపానగల పరుషమానులలో కొలువైన వీరనారాయణ స్వామిని ఆదివారం రాష్ట్ర విద్యా వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రతి యేటా మహాశివరాత్రి పర్వదినాన పరుష మానులలో కొలువై భక్తులకు దర్శన భాగ్యం కల్పించి వీరనారాయణ స్వామిని దర్శించు కొనడానికి, మొక్కులు తీర్చుకొనడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడం జరుగుతుందని, భక్తుల సౌకర్యార్థం ఈ కేంద్రాన్ని ఆధ్యాత్మిక, కేంద్రంగా తీర్చిదిద్దడానికి, భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపట్టడానికి తన వంతు కృషి చేస్తానని, గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వీరనా రాయణ స్వామి పరుషమానులలో అభివృద్ధి మౌలిక వసతుల కల్పన చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా స్వామి వారిని దర్శించుకో నడానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా గుడి పరిసర ప్రాంతాలలో సిమెంట్ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం సుమారు 54 లక్షల రూపాయలతో రహదారి, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్, వీధి దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని భవిష్యత్తులో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడానికి, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పిం చడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు, అనంతరం మండల ప్రజా పరిషత్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆది నారాయణ యాదవ్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రమేష్ బాబు, కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమల ప్రకాష్, బిజెపి మండల కన్వీనర్ అంజన్ రెడ్డి, ఓబిరెడ్డి, ఈదులపల్లి గంగాధర్ రెడ్డి, నాగేంద్ర. సంకేపల్లి సర్పంచ్ గోపాల్, మాజీ సర్పంచ్ రమేష్, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, పలువురు కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు .


జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# అంగరంగ వైభవంగా శ్రీ గుంటి సుబ్రమణేశ్వర స్వామి తిరునాళ్ల

- భక్తులతో కిక్కిరిసిన కోటంక





**గార్లదిన్నె మేజర్ న్యూస్** మండలం పరిధిలో ని కోటంక గ్రామంలోని కొండల మధ్య ఆహ్లాదకర వాతావరణంలో వెలసిన శ్రీ గుంటి సుబ్రమణేశ్వర స్వామి దేవాలయం మాఘమాసం చివరి వారంలో నిర్వహించిన వార్షిక తిరునాళ్లు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామం మొత్తం పండుగ శోభతో కళకళలాడింది. ఆలయ ప్రాంగణం రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, భక్తుల రద్దీతో మారుమోగింది.తిరునాళ్ల సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హోమాలు, వేదపారాయణాలు నిర్వహించారు. వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి విశేష పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్ప రామలింగారెడ్డి , మాజీ జడ్పీటీసీ విశాలాక్షి హాజరై వేదపండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు. వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వారితో పాటు మండల కన్వీనర్ రంగనాయకులు (పాండు), కాలువ చైర్మన్ శేఖర్, గేట్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ నాగరాజు, కోటంక జయరాముడు, ఇల్లూరు రామాంజినేయులు, వడ్ల రాము, గాండ్ల భాస్కర్,, సుంక పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం చివరి వారం కావడంతో గాండ్ల విశాలాక్షి, గాండ్ల భాస్కర్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## బూదగవి రామలింగేశ్వరాలయంలో
# ప్రత్యేక పూజలు

-అర్చకులు బసవరాజు ఆధ్వర్యంలో
మహా శివునికి మహన్యాస రుద్రాభిషేకం




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పండుగ పర్వది నం సందర్భంగా మండలంలోని బూదగవి రామలింగేశ్వర దేవాలయానికి భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. స్థానిక గ్రామస్తుల తో పాటు పట్టణము నుంచి విశేషంగా తరలివచ్చి భక్తులు రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చత్ర గుడి చిరంజీవి, కమిటీ సభ్యులు మహేంద్ర గౌడ్, చత్ర గుడి సుధాకర్ ఆదేశాల మేరకు అర్చకులు బసవరాజు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహా శివునికి ప్రత్యేక పూజలు జరిపారు. విశ్వా వసు నామ సంవత్సరం మాఘ మాసం బహుళ త్రయోదశి ఆదివారం ఉదయం ఐదు గంటలకే సుప్రభాత సేవ, అనంతరం 5.30 నుంచి 7.30 గంటల వరకు మహా రుద్రాభిషేకం నిర్వహించారు. తదుపరి పరమశివునికి విశేష పూజలు, విశిష్ట అర్చనలు ఆచరించారు. తదనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు ఉదయం నుంచి రాత్రి వరకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులు ఉపవాస దీక్షలు ఆచరించి, రాత్రి జాగరణతో స్వామికి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

సూర్య దేవాలయంలో ప్రత్యేక పూజలు : మండలంలోని ప్రసిద్ధ సూర్య దేవాలయంలో అర్చకులు ప్రకాష్ స్వామి ఆదిత్యునికి ప్రత్యేక పూజలు జరిపారు. మాఘ మాసం బహుళ త్రయోదశి ఆదివారం సందర్భంగా అర్చకులు ప్రకాష్ స్వామి ఉదయాన్నే సూర్యనారాయణ స్వామికి తైలాభిషేకం, పుష్పాలంకరణ, విశిష్ట పూజలు, విశేష అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చత్ర గుడి చిరంజీవి, కమిటీ సభ్యులు మహేంద్ర గౌడ్, చత్ర గుడి సుధాకర్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కుందుర్పి మండలంలో ఘనంగా
# మహాశివరాత్రి వేడుకలు

ప్రతేకలంకరణలో వీరభద్రుడు.- మారుమోగిన శివనామం.




**కుందుర్పి,మేజర్ న్యూస్ :** మండల వ్యాపితంగా ఆదివారం మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వీరభద్ర స్వామి,పలుశివాలయాలతో పాటు తూముకుంట లోని హరిహరేశ్వర దేవాలయం, బెస్తరపల్లిలోని శివాలయం అన్ని గ్రామాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ప్రతి సంవత్సరం అనేకమంది కర్ణాటక భక్తుల చేత అంగరంగ వైభవంగా, రంగురంగుల పూలతో ప్రత్యేక అలం కరణలో ప్రత్యేకపూజలు నిర్వహించే వీరభద్ర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.భక్తి,శౌర్యం,చరిత్ర కలగలిపిన దివ్యక్షేత్రమైన వీరభద్రస్వామి ఆలయం స్థానికభక్తుల ఆధ్యాత్మికత ఆరాధన కేంద్రబిందువుగా నిలిచింది. శైవ సాంప్రదాయం లో అత్యంత ఉగ్రరూపమైన దేవుడిగా పూజింపబడే వీరభద్రస్వామి ఇక్కడ ప్రజల కష్టాలను నివారించే క్షేత్రపాలకుడిగా విశ్వసించ బడుతున్నారు.వీరభద్రుడు, పరమేశ్వరుడి కోపాగ్నిలో ఉంచి అవతరించిన శౌర్య రూపం,దక్షయజ్ఞం సమయం లో శివుని అవమానించడం తో,ఆకోపం నుంచి వీరభద్రు డు అవతరించి యజ్ఞాన్ని ధ్వంసంచేశాడని పురాణాలు చెబుతాయి. అందుకే వీరభద్రుడు ధర్మరక్షకుడు, దుష్టశిక్షకుడిగా భావించబ డతాడు.ఈఆలయంలో వీరభద్రుడు భక్తులకు ఉగ్రరూపంలో దర్శనం ఇస్తాడు.శివరాత్రిని పురస్కరించుకొని ఆలయాలను విద్యుత్ దీపా తో మిరిమిట్లు కొలిపేలా అలంకరించారు.వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి ఆశీసులు పొందారు.

## శివనామస్మరణతో మార్మోగిన
## చంద్రమౌళేశ్వర స్వామి దేవాలయం



- పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తాదులు.

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ చంద్రమౌళే శ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం మహాశివరాత్రి పురస్కరించుకొని వేలాది మంది భక్తుల రాకతో దేవస్థానం శివనామస్మరణతో మారుమోగింది. మహాశివరాత్రి పండుగ సందర్భంగా తొలుతగా స్వామి వారికి అర్చకులు ఉదయం నుండి రుద్రాభిషేకం, పాలాభిషేకాలు నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని వారు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఉదయం నుండే ఆలయంలో భక్తులు స్వామివారికి అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం చుట్టూ పక్కల గ్రామాలనుండి ప్రజలు భక్తాదులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కుబడులు తీర్చుకోవడం విశేషం. స్వామివారికి పూజలు నిర్వహించి, మొక్కుబడులను తీర్చుకోవడం ద్వారా తమ కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# మల్లేశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

### కిటకిటలాడిన భక్తులు









**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అతి పురాతనమైన మల్లేశ్వరి ఆలయం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాఘమాసంలో జరుగు కమల మల్లేశ్వరి బ్రహ్మోత్సవాలు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో దేవుని స్మరించుకుంటూ ఓం నమశ్శివాయ అంటూ వారం రోజులు పాటు భజన కార్యక్రమం మొదలు మొదలుపెట్టి ఓం నమశ్శివాయ అనే నామ శరణం తో దేవున్ని కొలుస్తారు. అలాగే వారం రోజులు పాటు భక్తాదులకు అన్నదాన కార్యక్రమాలు వివిధ నాట్యాలు తోలుబొమ్మలాటలు అనేక రకాలుగా భక్తులు ప్రదర్శించారు. మహాశివరాత్రి వేడుకలు ఘనంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహాశివరాత్రి కి మండలంలోని భక్తాదులు వివిధ గ్రామాల నుంచి కర్ణాటక సరిహద్దుల నుంచి వచ్చి శివపార్వతులను అలాగే శ్రీ కమల మల్లేశ్వర స్వామి అలాగే వీరభద్ర స్వామిని అలాగే అమ్మవారిని కూడా దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకుంటారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన షూటింగ్ బాల్ క్రీడా పోటీలు - పిఈటి




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని సంజయ్ నగర్ లో ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మూడు రోజులపాటు 44వ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు ఘనంగా నిర్వహించుకున్నామని పిఈటి కె లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ షూటింగ్ బాలులో 12 జిల్లాలు అయినా వైజాగ్, అనకాపల్లి, గుంటూరు, బాపట్ల, కర్నూల్, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాలు పాల్గొనాలని తెలిపారు. ఈ షూటింగ్ బాల్ అండర్ 17 బాలురు, బాలికల ఆడడం జరిగిందన్నారు. అన్ని జిల్లాల నుంచి హెడ్మాస్టర్లు, పీఈటీలు పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. తొలి రోజు ఈ క్రీడా పోటీలకు ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ జోసఫ్ పాల్గొని ప్రారంభించడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. చివరి రోజున బాలికల విభాగంలో శ్రీ సత్యసాయి జిల్లా మొదటి స్థానం కైవసం చేసుకోగా, బాపట్ల జిల్లా ద్వితీయ స్థానం, అనంతపురం జిల్లా తృతీయ స్థానం గెలుపొందారని తెలిపారు. అదేవిధంగా బాలుర విభాగంలో అనకాపల్లి జిల్లా ప్రథమ స్థానం, వైజాగ్ జిల్లా రెండవ స్థానం, బాపట్ల జిల్లా మూడవ స్థానాన్ని విజేతలు కావడం జరిగిందన్నారు. విజేతలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పరిసే సుధాకర్ అచ్యుత నారాయణ, ధనుంజయ నాయుడు చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి ప్రత్యేకంగా అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఈటి లక్ష్మీనారాయణ తో పాటు ప్రసన్నలక్ష్మి, స్వర్ణలత, శివ జ్యోతి, పూల ప్రసాద్, సుహాసిని తోపాటు వివిధ జిల్లాల క్రీడా విద్యార్థులు పాల్గొన్నారు.

### సాయిబాబా గుడిలో

# మహాశివరాత్రి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్ లో గల షిరిడి సాయిబాబా దేవాలయములో గల మొట్టమొదటిసారిగా శివాలయాన్ని నిర్మించిన సందర్భంగా ప్రధానంగా మహాశివరాత్రి వేడుకలను శిరిడి సేవా సమితి కమిటీ అధ్యక్షులు వీరనా రాయణ, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, కార్యదర్శి రామలింగయ్య, ఉప కార్యదర్శి నాయుడు, కోశాధికారి సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్య ప్రకాష్ తదితర సభ్యులు, భక్తాదుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివ లింగానికి ప్రత్యేక అర్చనలు పూజలు వివిధ అభిషేకాలు నిర్వహించారు. శివలింగాన్ని ప్రత్యేక భూలాలతో అలంకరించిన వైనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం 2000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నసనకోట శివాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక పూజలు

**రామగిరి మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా నసనకోటలో శివాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు శివాలయంలో అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి శివయ్య ఆశీస్సులు మన అందరికీ ఉండాలని ఎమ్మెల్యే సునీతమ్మ తెలిపారు.



# జాతీయస్థాయి కాగ్నోక్వెస్ట్ పోటీల్లో మెరిసిన మాంటిసోరి ఎలైట్ పాఠశాల విద్యార్థులు

### -విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం




**రాప్తాడు మేజర్ న్యూస్** :ఈనెల 14న హైదరాబాదులోని మాదా పూర్ లో ఉన్న రాష్ట్ర కళా గ్యాలరీ లో నిర్వహించిన జాతీయ స్థాయి కాగ్నోక్వెస్ట్ 2026 పోటీలలో మాంటిసోరి ఎలైట్ పాఠశాల విద్యా ర్థులు ఛాంపియన్షిప్ అవార్డు లు సాధించారని కళాశా ఎండి భరత్ , కరస్పాండెంట్ సమీర రెడ్డి లు ఆదివారం తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాగ్నోక్వెస్ట్ 2026 పోటీల్లో దేశవ్యాప్తంగా 50 పాఠశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఇందులో మాంటిసోరి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ పోటీల్లో ఛాంపియన్షిప్ అవార్డు సాధించారని ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. మాంటిసోరి ఎలైట్ పాఠశాలలో చదువుతున్న పునీత్ రెడ్డి 9వ తరగతి ,దీపికా రెడ్డి 9వ తరగతి , హిమ వెన్నెల 8 తరగతి , వైష్ణవి 8 తరగతి విద్యార్థులు పట్టుదలతో కాగ్నోక్వెస్ట్ కోఆర్డినేటర్ పకీరక్క నేతృత్వంలో సమర్థవంతమైన శిక్షణ తీసుకొని ఈ పోటీల్లో విజయం సాధించారన్నారు. ఇలాంటి మరెన్నో పోటీల్లో విద్యార్థులు విజయం సాధించాలని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జాతీయస్థాయిలో పాఠశాలకు గుర్తింపు రావడం ఎంతో గర్విష్యదగ్గ విషయమని అన్నారు. అనంతరం విద్యార్థులను ఉపాధ్యాయులను వారు ఘనంగా అభినందించారు. ప్రిన్సిపల్ ప్రతాపరెడ్డి , విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

# మంత్రి సమక్షంలో మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండల కన్వీనర్ ఈశ్వర ప్రసాద్ జన్మదిన వేడుకలు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ క్యాంప్ కార్యాలయం నందు ఘనంగా మంత్రి నిర్వహించారు. కేక్ తెప్పించి కేక్ కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కన్వీనర్ ఈశ్వర ప్రసాద్ ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తో పాటుగా ఇతర మండల కన్వీనర్లు గోవింద్ రెడ్డి, ఆంజనేయులు, బాబుల్ రెడ్డి, నరసింహ, గోవిందరాజులు, త్రివేంద్ర, శ్రీరామ్ యాదవ్, ఆదిశేషు, తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండల వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని దర్గా హోన్నూర్, గోవిందవాడ, బొమ్మనహాళ్, బల్లనగుడ్డం, ఉద్యహాలు, శ్రీధర గట్ట, చంద్రగిరి, కురవల్లి, సిద్ధ రామాపురం తదితర గ్రామాలలో అన్ని దేవాలయాల్లో భక్తులు పూజల అభిషేకలు చేయించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. రాత్రి దేవాలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు.



# రాష్ట్ర బడ్జెట్లో చేనేతలకు తీవ్ర అన్యాయం

## ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటనారాయణ

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యంతో వివక్షతతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. మొన్న ప్రకటించిన కేంద్ర బడ్జెట్లో కేంద్రం చేసిన అన్యా యాన్ని మరవకముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే అన్యాయాన్ని కొనసాగించిందన్నారు.వ్యవసాయం తర్వాత అత్యంత కీలకమైన చేనేత రంగం అనేకమందికి ఉపాధి కలిగించే ఈ వ్యవస్థకు రాష్ట్ర బడ్జెట్లో కూడా పట్టించుకోకపోవడం తీవ్ర అసహనానికి గురి చేయడం బాధాకరమన్నారు. అలాగే చేనేతరంగానికి రాష్ట్ర బడ్జెట్లో 1000 కోట్లు కేటాయించాలని వాస్తవిక ఆధారాలతో విన్నవించినప్పటికీ వాటిని ప్రభుత్వం పట్టించుకోలేదు. 3, 32,204 కోట్ల రాష్ట్ర ఆర్థిక బడ్జెట్లో చేనేతలకు 115 కోట్లు మాత్రమే కేటాయించడం చాలా



దారుణం అన్నారు. సత్యసాయి జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్ర బడ్జెట్ లో చేనేతకు నిధులు నిధులు తీసుకురావడం లో విఫలమయ్యారు అని అన్నారు.ఇది ఇలా ఉండగా యూనిట్ మాల్కో కు 86 కోట్లు ప్రకటించడం జరిగింది.ఈ విధంగా ఫిబ్రవరి 22వ తారీకు మంగళగిరిలో జరగబోయే చేనేత గర్జనలో ప్రభుత్వ చర్యలను ఐక్య కార్యాచరణ కమిటీగా మేమందరం కలిసి చేనేత గర్జన వేదికగా ప్రతిఘటిస్తాశీ అన్నారు. గత జాతీయ చేనేత దినోత్సవం నాడు ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా ముఖ్యమంత్రి ప్రకటించిన 25 వేల రూపాయల నేతన్న భరోసా పథకానికి కూడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చూపడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆప్కో మరియు ప్రభుత్వం నుంచి చేనేత సహకార సంఘాలకు రావలసిన 203 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాలని కోరినా దాని గురించి ప్రస్తావించలేదు. త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద 17. 7 కోట్లు రావాల్సి ఉండగా కేవలం 5 కోట్లు కేటాయించడం దారుణమని తెలియజేశారు.

## ఆర్వీఎస్ఎస్ లో పలువురు కమిటీలలో నియామకాలు

### అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి వాల్మీకి



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణమూర్తి చేతుల మీదుగా బుక్కపట్నం మండల రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నియామక పత్రాలు రాష్ట్ర కోర్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణమూర్తి అందజేశారు. రాకెట్ల రామ్మోహన్ మండల ఉపాధ్యక్షుడు 1గా అంకె నాగేంద్ర మండల ఉపాధ్యక్షుడు- 2,రాకెట్ల రామాంజనేయులు మండల యూత్ అధ్యక్షులు గా నియామక పత్రాలు అందుకున్నారని మండల అధ్యక్షులు సాకే హరీష్ తెలియ జేశారు. భవిష్యత్ కార్యక్రమం పై రాష్ట్ర కోర్ కమిటీ నాయకులు ఆనంద్, చిన్న నరసింహులు, శివప్రసాద్, అశోక్, ఆత్మకూరు ప్రమీల, నియామకమైన కి పలు సూచనలు తెలియజేశారు.ఎస్టీ పునరుద్దరణ పై గడప గడపకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపినట్టు బుక్కపట్నం మండల అధ్యక్షులు సాకే హరీష్ తెలిపారు.

## ఎస్సీ జన సంఘం కార్యాలయం పై దాడి హేయమైన చర్య

### – జంగమన్న,సాకే వినయ్

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా కేంద్రంలోని కమలానగర్లో ఉన్న ఎస్సీ జన సంఘం జిల్లా కార్యాలయంపై జరిగిన దాడిని ధర్మవరం పట్టణ బీసీ సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఆర్ & బి గెస్ట్ హౌస్లో బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు జంగమన్న ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఉమ్మడి జిల్లాలో దళితుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్న ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు దాసుగానిపల్లి కుల్లాయప్ప ఏర్పాటు చేసిన కార్యాలయం పేదలకు ఆశ్రయంగా మారిందన్నారు. అలాంటి కార్యాలయంపై దాడి చేయడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. దాడి సమయంలో విలువైన వస్తువులను ధ్వంసం చేయడమే కాకుండా భారతరత్న బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలను చించివేయడం రాజ్యాంగ విలువలను అవమానించడమేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, బహుజన నాయకులపై ఇటువంటి దాడులను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. వెంటనే పోలీస్ యంత్రాంగం స్పందించి దాసగానిపల్లి కుల్లాయప్పకి పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడం రాజ్యాంగబద్ధ హక్కు అని, ఆ హక్కులను అణగదొక్కే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి ముప్పు అని అన్నారు.దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, సామాజిక న్యాయం కోసం పోరాడే నాయకులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు సోమశేఖర్, ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ మాల్యవంతం రాంప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి నిడిగళ్ళు ధను, ధర్మవరం డివిజన్ ఇంచార్జ్ సంఘాల శీను, గుమ్మలకుంట రామాంజి గణేష్, బాబు. బీసీ సంఘం నాయకులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## మదరస రబ్బానియా వార్షికోత్సవం

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని మదరస రబ్బానియా 21వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. హజ్రత్ మౌలానా ఫక్రుద్దీన్ గారి అధ్యక్షతన జరిగిన ఈ వార్షికోత్సవ సభకు ముఖ్య అతిథిగా కదిరి మున్సిపల్ ఛైర్ పర్సన్ శ్రీమతి కె. యస్. దిల్షాదున్నిసా, తెలుగుదేశం నాయకులు శ్రీ కె.యస్. బహావుద్దీన్, 31వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి బి బి జాన్ మదరసా కార్యదర్శి హాజీ అత్తార్ మహబూబ్ బాషా, కోశాధికారి పి. అజీం ఖాన్, ఉప కార్యదర్శి అన్వర్ బాషా,హాఫీజ్ అహమ్మద్ హుస్సేన్, దాల్ మిల్ టి. నౌషాద్, చాంద్ బాషా, బాబ్ జాన్, మదరసా మౌలిమాలు పాల్గొన్నారు. మదరస కార్యదర్శి హాజీ అత్తార్ మహబూబ్ బాషా మాట్లాడుతూ మదరస రబ్బానియా కదిరి పట్టణం నందు దాదాపు 21



సంవత్సరాల నుండి నడుపుతున్నామని, ఇప్పటి వరకు ఎంతో మంది ముస్లిం పిల్లలు విధ్యను అభ్యసిస్తున్నారని, రెండు వందలకు పైగా విద్యార్థినీ విద్యార్థులు ఖుర్ ఆన్ పఠనం పూర్తి చేశారని, ఈ సంవత్సరం 10 అమ్మాయిలు, నలుగురు అబ్బాయిలు, నలుగురు మహిళలు మొత్తం 18 మంది పూర్తి చేశారన్నారు.మౌలానా ఫక్రుద్దీన్ గారు మాట్లాడుతూ మదరస రబ్బానియా లో పిల్లల నడవడిక చదువు చాలా బాగుందని, మదరస నందు ఖుర్ ఆన్ పఠనం తో పాటు క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం, ఇతరుల పట్ల ప్రేమ అభిమానం కలిగి వుండాలని నేర్పుతారన్నారు. అనంతరం విద్యార్థులకు దివ్య ఖురాన్, బురకాలు, దుస్తులు పంపిణీ చేశారు.

## జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన తిమ్మారెడ్డి కి సన్మానం

**గుడిబండ మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు గా చందకచర్ల తిమ్మారెడ్డి ఎన్నిక అయినా సందర్భంగా గుడిబండ లోని జీ బీ శివకుమార్ నివాసం లో జిల్లా ప్రధాన కార్యదర్శి జీ బీ శివకుమార్ ను అదే విధంగా రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కాంతరాజు లకు తిమ్మరెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ . ఈ సన్మాన కార్యక్రమం లో మందలపల్లి సర్పంచ్ అశ్వర్థనారాయణ,పంచాయతీ అధ్యక్షులు హరిప్రసాద్, దివాకర్, గిరీష్, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యురాలు మృతి...

### నివాళులర్పించిన ఉమామహేశ్వర నాయుడు...

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** మండలం లోని కొత్తూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు రామకృష్ణ తల్లి బోయ లక్ష్మక్కఅనారోగ్య కారణాల వల్ల మృతిచెందగా విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆమె భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి దహన సంస్కార ఖర్చుల నిమిత్తం ఐదువేల(5000) రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపాటి బాబు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్యప్ప, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరసింహులు, రవి తదితరులు పాల్గొన్నారు.



## కూటమి బడ్జెట్ అంకెల గారడీ

### -50 ఏళ్లకే పెన్షన్ హామీకి చరమగీతం.

### -వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి

**మడకశిర, మేజర్ న్యూస్:** ఎన్నికల హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, తాజా బడ్జెట్లో ఆ పథకానికి చమరగీతం పాడటం మహిళలను ఘోరంగా వంచించడమేనని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం, ఇప్పటి వరకు మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టినా ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో నిలబెట్టుకోలేకపోయిందని ఆరోపించారు. పెన్షన్ల నిలిపివేత అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఒక్క కొత్త సామాజిక పెన్షన్ మంజూరు చేసిన పాపాన పోలేదని, అరకొర నిధులతో కాలక్షేపం చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3,000 భృతి, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1,500 ఇస్తామన్న హామీలకు బడ్జెట్లో కనీస కేటాయింపులు లేకపోవడం శోచనీయమన్నారు. ఈ బడ్జెట్ కేవలం అంకెల గారడీ తప్ప సామాన్య, మధ్యతరగతి ప్రజలకు వచ్చే ప్రయోజనం ఏమీ లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేర్చే వరకు ప్రజల పక్షాన వైఎస్ఆర్సిపి పోరాటం కొనసాగిస్తుందని నరసింహమూర్తి హెచ్చరించారు. చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న మోసాలను, వైఫల్యాలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్యపరుస్తామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి రంగనాథ్, కురుబ రవికుమార్, అశ్వత్త నారాయణ పాల్గొన్నారు.



## గొల్ల శివ చిత్తప్పకు ఘన నివాళులర్పించిన వైసిపి నాయకులు..

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** రూరల్ పరిధిలోని పులికల్లు గ్రామానికి చెందిన గొల్ల శివ చిత్తప్ప అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం వైసీపీ ఇన్చార్జ్ తలారి రంగయ్య మృతుని కుమారుడు బొజ్జప్ప ను ఫోన్ ద్వారా పరామర్శించి పార్టీకి అంకితభావంతో



పని చేసిన మీ కుటుంబానికి నేను ఎప్పుడూ అండగా ఉంటానని అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆదేశాల మేరకు.. కళ్యాణదుర్గం వైసీపీ నాయకులు మండల కన్వీనర్ గోళ్ళ సూరి, కళ్యాణదుర్గం ఎంపిపి ఆంజనేయులు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి ఎర్రంపల్లి కృష్ణమూర్తి, ఉప కన్వీనర్ మల్లాపూర్ మల్లీ మున్సిపల్ విభాగం అధ్యక్షులు దొడగట్ట మురళి మంజు పులికల్లు గ్రామానికి వెళ్లి గొల్ల శివ చిత్తప్ప కి ఘన నివాళులు అర్పించి , వారి కుటుంబాన్ని వైసీపీ నాయకులు పరామర్శించారు.

## మసీదు చందా డబ్బులు ఇప్పించండి

### ఎంపీటీసీ మహబూబ్ బి ని కోరిన రహమతే మసీదు కమిటీ సభ్యులు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు నగర్ లోని రహమతే మజీద్ కమిటీ వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ మహబూబ్ బీ కి వినతి పత్రము అందజేశారు. రహమతే మజీద్ మజీద్ మాజీ ముత్తు వల్లి దాదు (108) మెకానిక్ గత సంవత్సరం మజీద్ డబ్బులు 1,83,000/-వాడుకొని ఇస్తామని సంవత్సరం నుండి డబ్బులు ఇవ్వకుండా వాయిదాలు వేస్తున్నాడని రంజాన్ మాసం వస్తున్నది మాకి ఖర్చులు ఉన్నాయి కనుక మీరు మజీద్ డబ్బులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని మజీద్ కమిటీ వారు మత పెద్దలు అందరూ ఎంపీటీసీ మహబూబ్ బీ. ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి కు వారిఇంటిదగ్గర వినతిపత్రం అందజేశారు. ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి మాట్లాడుతూ ఇది చంద్రబాబు నగర్ నందు 300 కుటుంబాల ముస్లింల దగ్గర చందా చేసిన డబ్బు కనుక ఈ డబ్బును దాదు తో మాట్లాడి చట్టపరంగా మజీద్ కమిటీ వారికి న్యాయం చేస్తామని ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి ఎం పీ టి సి మహబూబ్ బీ భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ ముత్తు వల్లి అబ్దుల్ మరియు మాజి ముత్వల్లీలు, ఖాజా హుస్సేజ్, అమీర్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర సేద్యంలో అమీర్ బాష చేయూత... పాఠశాల అభివృద్ధికి రూ.25 వేలు విరాళం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయాలైన పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని మాకొడికి గ్రామానికి చెందిన ప్రముఖులు అమీర్ భాష పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సౌకర్యాల మెరుగుదల కోసం ఆయన తన స్వచ్ఛంద నిర్ణయంతో రూ.25,000లు నగదును విరాళంగా అందజేశారు. మానవత్వమే పరమార్థం : ?చదువుకున్న పాఠశాల బాగుంటేనే, రేపటి తరం విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని అమీర్ భాష ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావడం శుభపరిణామమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ?తమ గ్రామంలోని విద్యా సంస్థపై మక్కువతో, ఆర్థిక సాయం అందించిన అమీర్ భాషని పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు. ఆయన స్ఫూర్తితో మరికొంతమంది దాతలు ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.

## ఎస్సీ, ఎస్టీ కమీషన్లకు హైకోర్టు అధికారాలు కల్పించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్లకు హైకోర్టు అధికారాలు కల్పించాలని ఆల్ ఇండియా ఎస్ఎస్టి గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వీఎం రవిశంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైకోర్టు అధికారాలపై ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. దేశంలో ప్రతి సంవత్సరం ఎస్సీ, ఎస్టీల పైన అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, నేషనల్ క్రైమ్ బ్యూరో (ఎన్ సి బి ) గణాంకాలు తెలుపుతున్నాయన్నారు. దీనికి ప్రధాన కారణం జాత కమిషన్ లకు కేవలం సివిల్ కోర్టు అధికారాలు మాత్రమే ఉండటమేనని, పార్లమెంట్ లోని ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన 75 మంది పార్లమెంటు సభ్యులు కేంద్ర ప్రభుత్వం పై ఒకటి తీసుకురావాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘం సభ్యులు బి ఎన్ సుబ్బన్న కూడా పాల్గొన్నారు.

# ప్రచార ఆర్భాటాలకే కూటమి ప్రభుత్వం పరిమితం

**సూపర్ సిక్స్ పేరుతో అన్ని వర్గాలు ప్రజలనూ మోసం**
**వైఎస్ఆర్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా నియామకాలు**
**16వ డివిజన్ రచ్చబండ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల పాలనలో ప్రచార ఆర్భాటానికి మాత్రమే పరిమితం అవుతోందని పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఆదివారం నగరంలోని 16వ డివిజన్ పరిధిలోని బాబా నగర్ లో పార్టీ నాయకుడు సుకేశ్ ఆధ్వర్యంలో 'రచ్చబండ' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారన్నారు. కీలకమైన హామీలు అమలు చేయకుండా సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామనడం చంద్రబాబు వెన్నుపోటుకు మరో నిదర్శనమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్లు అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక 50 ఏళ్లకు పింఛన్ కథ దేవుడెరుగు ఉన్న పింఛన్ లను తొలగించారని విమర్శించారు. వైయస్సార్



సీపీ అధికారంలో ఉన్నప్పుడు 45 ఏళ్ళు పైబడిన మహిళలకు జగనన్న చేయూత పథకం ద్వారా రూ.18,500 ఇచ్చేవారని, చంద్రబాబు అధికారంలోకి వచ్చాక చేయుత పథకాన్ని అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం పార్టీతో పాటు అనుబంధ విభాగాల కమిటీలు కీలకమని తెలియజేశారు. అందరూ కలిసికట్టుగా పని చేసి జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి ను చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేయర్ వసీం, క్లస్టర్ ఇంచార్జ్ కాగజ్ ఘర్ రిజ్వాన్, పరిశీలకులు ఆలుమూరు శ్రీనివాస్ రెడ్డి, వైయస్సార్ సీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, వైయస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మార్తా, నాయకులు ఖాజా, ముక్తియార్, రఫీ, ఎంఎం బాషా, జీఎం బాషా, లోకనాథ్ రెడ్డి, పీరా, జిలాన్, మబాష, రవి, వలి, నజీమ్, అల్తాఫ్, షామీర్, మసూద్ వలి, ఇనాయత్, సన్నక్క, సులోచన, తదితరులు పాల్గొన్నారు.

# శింగనమలలో ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

### ముఖ్య అతిధులుగా పాల్గొన్న బండారు కుటుంబ సభ్యులు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని వెలసిన అతి పురాతనమైన శ్రీ భవాని శంకర దేవాలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంనకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కుటుంబ సభ్యులు టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి,బండారు రవికుమార్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. కళ్యాణోత్సవంలో బండారు కుటుంబ సభ్యులతో పాటు దండు శ్రీనివాసులు ఆయన సతీమణి దండు సునీత కుమారుడు దండు సతీష్ మరియు బాల లలిత,కామరాజు,సాయి గీతిక పాల్గొనడం జరిగింది. శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు భవాని శంకర దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పురోహితులు అనీల్ ,హరి,ప్రవీణ్ స్వాముల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణ చేస్తూ శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భవాని,శంకరుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శింగనమల మార్కెట్ యార్డు ఛైర్మేన్ దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివాలయంనకు రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్య నిర్వహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి డెకరేషన్ లైటింగ్ డెకరేషన్ చేయించడం జరిగింది. టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతీ నాయుడు ఆధ్వర్యంలో కట్టెల కోలన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ





కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్ , పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి,జిల్లా టిడిపి అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్ ,రాష్ట్ర నాయిబ్రాహ్మణ డైరెక్టర్ యం.ఆదినారాయణ,చెరువు ఆయకట్టు ఛైర్మేన్ బోయ సత్యనారాయణ,నాయకులు పట్నం నాగేష్ ,బెస్త నారాయణ స్వామి, గాండ్ల బాలరాజు,నాగలింగం,రమేష్ ,గుర్రప్ప,రాజబాబు,శంకర్ నారాయణ,రఘురామ,గంజికుంట మధు, తాటపి రవి,జెల్లి శ్రీనివాసులు,ధనుంజయ్య,కాయల సురేష్ యాదవ్ ,మహేష్ యాదవ్ ,డీలర్లు శివ యాదవ్ , సత్యనారాయణ,మసూద్ వలి,ఐటిడిపి ముని,శివశంకర్ యాదవ్ ,బండారు కుటుంబ సభ్యులు,టిడిపి సీనియర్ నాయకులు,పలువురు గ్రామస్థులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై దృష్టి సారించండి

### హల్కూరు కాంతా రాజు

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హలుకూరు గ్రామం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశం అదివారం నిర్వహించారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి గా చేయడానికి క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర వైకాపా బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అబద్ధాల వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. కార్యకర్తలకు న్యాయం చేయడమే జగన్ యొక్క ముఖ్య ఉద్దేశం ఉన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను మోసగిస్తున్నట్లు దీన్ని ప్రజల్లో తీసుకెళ్లి వైకాపా బలోపేతం చేయాలని వారు కోరారు. హలుకూరు గ్రామ పంచాయితీ కమిటీ అనుబంధ విభాగాలు కమిటీ ఏర్పాటు ద్వారా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేయాలని సూచించారు. పార్టీ విభాగాల్లో నియమించిన



సభ్యులకు డిజిటలైజేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పార్టీ కార్యక్రమంలో చురుకుగా పని చేయాలన్నార. అందుకోసం పార్టీలో ఉన్న చిన్న చిన్న విభేదాలను పక్కనపెట్టి పార్టీ అభివృద్ధిపై పట్టు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హలుకూరు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త రఘు,వైకాపాలో హలుకూరు కాంతరాజు సమక్షంలో పార్టీలో చేరారు. కాండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో హలుకురు పంచాయతీని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అమరాపురం ఎంపీపీ ఈరన్న నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ , సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి నాగేంద్రప్ప, నాగన్న, పేలుబండ ప్రసాద్, ఆటో తిప్పయ్య, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రామ్మూర్తి, ఈరమారప్ప, నాగరాజు, మంజు, రఘు ఉదుగురు శంకర్,రంగప్ప, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.






# మహా శివరాత్రి శివోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు అమిలినేని, ఎమ్ ఎస్ రాజు

**18 వేల శివలింగాలకు అభిషేకం నిర్వహించిన అరుణాచలేశ్వర మహా పండితులు  అరుణాచలేశ్వరుని దివ్య కళ్యాణం**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోని నీరు ప్రగతి పార్కులో ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మి ప్రసాద్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి పర్వదినాన 18 వేల మహా శివలింగాలతో మహా రుద్రాభిషేకాన్ని అరుణాచలేశ్వర వేద పండితుల సమక్షంలో జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని చెపట్టిన మహా శివుడి దివ్య కళ్యాణం, మహా శివోత్సవానికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు మహా శివుడి అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..మహా రుద్రాభిషేకానికి అనంతపురం నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## ఆర్.డి.టీ రెన్యువల్ సమస్యను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు శివన్న



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండలం హేమావతి పంచాయతీ తంబాలహట్టి గ్రామంలో ఆణిముత్యం దీపిక మేడం గని కూడా గుర్తించింది ఆర్డిటి సంస్థ అని గుర్తించాలి. ఇలాంటి మహత్తర వ్యక్తులను కూడా గుర్తించిన ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయక చాలా ఇబ్బందులు గురి చేస్తున్న ఈ పరిస్థితులు గుర్తించి జాతి మత వర్గ విభేదాలు లేకుండా పోరాట చేయవలసిన సమయం ఆసన్నమైంది. కావున ప్రతి ఒక్కరు స్పందించి ఆర్డిటి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదీ కాబట్టి, మనందరం బాధ్యత కలిగిన వారుగా ప్రతి ఒక్కరు స్పందించి ఉద్యమాన్ని మన జాతి అభివృద్ధికి తోడ్పాటునందించి చేయూతనందించి, ప్రతి ఒక్కరు పాటుపడాల్సిన సమయం ఆసన్నమైంది. కావున విద్యావంతులు, మేధావులు, కార్యకర్తలు, నాయకులు, యువకులు, మహిళలు ప్రతి ఒక్కరు కూడా ఆర్డిటి సంస్థను ఎఫ్ సి ఆర్ ఎ పునరుద్ధరించే విధంగా పాటుపడవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది. కావున ప్రతి ఒక్కరు స్పందించి కార్యాచరణను రూపొందించలసిందిగా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈ. శివన్న పేర్కొన్నారు.

## పాత లింగేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు..

### దీపారాధనలతో కనువిందు చేస్తున్న ఆలయం.



**మడకశిర రూరల్ న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా సత్య సాయి జిల్లా మడకశిర మండలం ఎల్లోటి గ్రామంలో వెలసిన శివుడి మరో రూపమైన పవిత్ర పుణ్యక్షేత్రం పాత లింగేశ్వర ఆలయంలో భక్తుల శివాస్మరణతో మార్మోగింది పాత లింగేశ్వరుడికి ఆలయ అర్చకులు అభిషేకాలు జరిపించి పలు రకముల పుష్పములతో అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత లింగేశ్వరుడికి ఇష్టమైన రోజుగా చెప్పుకునే మహాశివరాత్రి పర్వదినాన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తాదులు చన్నీటి స్నానం చేసి తెల్లవారుజామునుండే ఉపవాసంతో ఉండి అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి దర్శించుకున్నారు. వారి వారి కోరికల ప్రకారం ఆలయంలో దీపారాధన చేసి మొక్కుబడలు తీర్చుకున్నారు అనంతరం ఆల యానికి విచ్చేసిన భక్తాదులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాద వినియోగం జరిపించారు.



## హలో ఉద్యోగి.. చలో విజయవాడ.

### ఏ సమస్యల పరిష్కారానికి కదలిరండి. ఎస్టియు పిలుపు



**కుందుర్పి (మేజర్ న్యూస్) :** ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ప్రతి ఉద్యోగి కదిలిరావాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియు) రాష్ట్ర సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్టీ ఆధ్వర్యంలో ఈనెల 25న విజయవాడలో తలపెట్టిన ఉపాధ్యాయ,ఉద్యోగుల ఆందోళన కార్యక్రమానికి ఉపాధ్యాయు,ఉద్యోగులందరూ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనర్లకు ఇచ్చిన్న ఏహామీని అమలు చేయలేదని,నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయిం పులను తప్పుపట్టారు. 12వ పిఆర్సైఐఆర్ పెండింగ్ డీఏల ఆర్థిక బకాయిలు 34000 కోట్ల చెల్లింపులు ఊసేలేదని సిపిఎస్ విధానం రద్దుపై పల్కవే లేదన్నారు. సమస్యల పరిష్కారంవిభాగంగామొదటి విడతలో మండల స్థాయిలో, రెండవ విడతలో జిల్లా స్థాయిలో కలెక్టర్ల కార్యాలయల ముందు ఆందోళన నిర్వహించిన ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లు తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా విజయవాడ లో పెద్ద ఎత్తున నిర్వహించచే ఆందోళన కార్యక్రమానికి అధికసంఖ్యలో తరలి రావాలన్నారు. విజయవాడ వీధులు దద్దరిల్లేలా గర్జిద్దాం ప్రభుత్వని నిలదీదాం అన్నారు. ఈకార్యక్ర మంలో యస్టీయు మండల అధ్యక్ష కార్యదర్శులు రేవణ్ణ, తిప్పేస్వామి, ఆర్థిక కార్యదర్శి మంజునాథ,జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణంరాజు,జిల్లా కార్యదర్శి జయరాములు, సుబ్బరామప్ప,శివలింగప్ప,నాగరాజు, హనుమంతప్ప, క్రిష్ణమూర్తి,మండలఉపాధ్యక్షులు మల్లికార్జున,శివకుమార్, గురుస్వామి,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు















## బీసీ సింహ గర్జనను విజయవంతం చేయండి..!

### – తాడిపత్రిలో పోస్టర్లు విడుదల చేసిన కన్వీనర్ బి. డాక రాజు

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** విజయవాడలో ఈనెల 22న జరిగే బీసీ సింహ గర్జన సభను విజయవంతం చేయాలని బీసీవై పార్టీ తాడిపత్రి కన్వీనర్ బి. డాకరాజు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని తన కార్యాలయంలో బీసీ సింహ గర్జన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలపై జరుగుతున్న దాడులు, హత్యలు ఖండిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీ రక్షణ చట్టం అమలు, బిసి కార్పొరేషన్లకు తక్షణమే నిధులు విడుదల చేయాలి, రాష్ట్రంలో వెంటనే సమగ్ర కులగలను చేపట్టాలని తదితర డిమాండ్లతో బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ అధ్యక్షతన భారీగా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా బీసీవై పార్టీ నాయకులు, బీసీ కుల సంఘ నాయకులు, బీసీలు పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు.

## లేపాక్షి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్...



**లేపాక్షి మేజర్ న్యూస్ :** శివరాత్రి పండుగ సందర్భంగా లేపాక్షి లో వెలిసిన శ్రీ వీరభద్ర, దుర్గాదేవి ఆలయంలో జిల్లా కలెక్టర్ శ్యాంసుందర్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆలయ అర్చకులు, ఈవో నరసింహమూర్తి, చైర్మన్ రమా నందన్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆలయంలో వీరభద్ర స్వామి, దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. అదేవిధం గా ఆలయ మర్యాదలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎస్.ఐ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# పాహిమాం పరమేశ్వరా...!

- బుగ్గ రామలింగేశ్వరుడు దేవాలయంలో అలరించిన ఆధ్యాత్మిక శోభ
- శివనామస్మరణతో బారులు తీరిన భక్తులు
- శివయ్యను దర్శించుకున్న జేసీ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** హర హర మహాదేవ శంభో శంకర పాహిమాం పరమేశ్వర అంటూ మహాశివరాత్రి పురస్కరించుకొని శనివారం తాడిపత్రి పట్టణంలోని శైవ క్షేత్రాల్లో భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శివ పార్వతి స్వామివార్లకు అర్చకులు తెల్లవారుజామున నుంచే పంచామృత అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం పుష్పాలంకరణతో స్వామివారినిభక్తులకు దర్శనం కల్పించారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తిశ్రద్ధలతో భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. దేవాలయ ప్రాంగణం ప్రత్యేక పుష్పాలంకరణలో, ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణలో భక్తులను ఆకర్షించింది. భక్తులకు దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ చంద్రమోహన్ నాయుడు, ఈవో రామాంజనేయులు, కమిటీ సభ్యులు కలిసి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులు కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏ. ఎస్.పి రోహిత్ కుమార్ పర్యవేక్షణలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు




చేశారు. లిబుగ్గ రామలింగేశ్వరుని దర్శించుకున్న చైర్మన్ జేసిలి మహాశివరాత్రి పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి బుగ్గ రామలింగేశ్వరుని దర్శించుకున్నారు. శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలోని భక్తుల దర్శన సౌకర్యం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం స్వామి వారి దర్శనానికి చేసిన ఏర్పాట్లను భక్తులతో అడిగి తెలుసుకున్నారు.